


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 338, పేజీలు - 08




గురువారం, మే 28, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

- కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది.
ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

2లో..

# ఎవరిదీ వైఫల్యం.?

- ధాన్యం సేకరణలో గందరగోళం - రైతుల గోస పట్టని ప్రభుత్వం
- ధాన్యం సేకరణలో ఇంతటి నిర్లక్ష్యమా?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ధాన్యం సేకరణ జరగకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం లేదనిపిస్తుంది. పండించిన ధాన్యాన్ని సేకరించకపోవడంతో అకాల వానలు పడి ధాన్యం తడిసి ముద్దవుతుంది. దీంతో ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక రకంగా విపక్షాల చేతికి అస్త్రం ఇచ్చినట్లయింది. ధాన్యం సేకరణ విషయంలో మంత్రులు సరైన సమయంలో నిర్ణయం తీసుకోకపోవడం వల్లనే ఈ సమస్య తలెత్తిందంటున్నారు. ధాన్యం, మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.

### ధాన్యాన్ని సేకరించడమే..

ధాన్యాన్ని సేకరించడమే రాష్ట్ర ప్రభుత్వం పని. దానిని కొనుగోలు చేయడం కేంద్ర ప్రభుత్వం విధి. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం సేకరణ సక్రమంగా జచేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఎండల్లోనూ సేకరణ కేంద్రాల వద్ద నిల్చున్నా తమను అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళనకు దిగుతున్నారు. తెలంగాణ వ్యాప్తంగా అనేక చోట్ల ధర్నాలు, రాస్తారోకోలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటించినా అధికారులు, దళారులతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు రైతులు చేస్తున్నారు.

### విపక్షాలు ఈ అవకాశాన్ని..

ఈ అవకాశాన్ని విపక్షాలు అందిపుచ్చుకున్నాయి. బీజేపీ ఏకంగా రైతు భరోసా యాత్ర చేపట్టింది. బీఆర్ఎస్ సయితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడి రైతులతో కలసి ఆందోళనలు చేస్తుంది. ధాన్యం వస్తుందని తెలుసు. సేకరించాలని కూడా ముందుగానే తెలుసు. కానీ అందుకు సరైన ప్రణాళిక లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుంది. రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల గోనె సంచీల కోసం కూడా ఘర్షణలు జరుగుతున్నాయి. మొత్తం మీద ధాన్యం సేకరణ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తలనొప్పులు తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ప్రధానితో విజయ్ భేటీ

- నిర్మోహమాటంగా కీలక డిమాండ్లు




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన జోసెఫ్ విజయ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. దాదాపు 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించిన విజయ్, వాటిని పరిశీలించాల్సిందిగా ప్రధానమంత్రిని కోరారు. ఇటీవల హాలెండ్ నుంచి పురాతన రాగి ఫలకాలను తిరిగి తీసుకొచ్చినందుకు మోదీకి విజయ్ ధన్యవాదాలు తెలిపారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రభుత్వం నిర్మించతలపెట్టిన మేకెదాటు డ్యామ్ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల తమ రాష్ట్రంలోని దిగువ ప్రాంతాలలో నీటి లభ్యతపై ప్రభావం పడుతుందని విజయ్ ఆందోళన వ్యక్తం చేశారు.
అలాగే, ప్రభుత్వ కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ప్లే చేయడానికి అనుమతించాలని మోదీని అభ్యర్థించారు.

2లో..

## నాయకులను తయారు చేసే

# వర్సిటీ తెలుగుదేశం పార్టీ

## - టీడీపీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక మహానాడు



- టీడీపీ పనిచేసేది ఎన్నికల కోసం కాదు.. నెక్స్ట్ జెనరేషన్ కోసం
- జెన్ జీ, జెన్ ఆల్ఫాకు విస్తృత అవకాశాలు.. అందిపుచ్చుకోండన్న సీఎం
- రాష్ట్రాన్ని 5 ఏళ్లు విధ్వంసం చేస్తే రెండేళ్లలో గట్టెక్కించాం
- రక్తచరిత్ర రాసేవాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు
- గొడ్డలి పార్టీకి గోల్ లేదు. అదొక అడ్డగోల్ బ్యాచ్
- మహిళల పోరాటాలకు గౌరవంగా మహానాడు అంకితం

అమరావతి(ప్రశ్న న్యూస్) ఎన్నికల కోసం కాదు, భవిష్యత్ తరాల కోసం పనిచేస్తోన్న పార్టీ తెలుగుదేశం అని గత పాలకులు రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తే రెండేళ్లలో రాష్ట్రాన్ని గట్టెక్కించి, వ్యవస్థలను గాడిలో పెట్టి, ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేలా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు. పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళు_న్నామన్నారు. మహిళల సాధికారత, రాష్ట్రానికి పెట్టుబడులు - యువతకు అవకాశాలు, ప్రతీ ఎకరానికి సాగునీరు, అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదవారికి సైతం అత్యుత్తమ వైద్యం, అందరికీ చదువు, అసమానతలు రూపుమాపడం, స్వర్ణాంధ్రను సాధించడమే టీడీపీ లక్ష్యమని... ప్రజలు ఇచ్చిన అఖండ విజయానికి సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో రుణం

2లో..

## ఓట్లు తగ్గినా, పెరిగినా డేంజరే

- 'ఎస్ఐఆర్'పై జగన్ సంచలన వ్యాఖ్యలు
- స్థానికల్లో పోటీ చేసి తీరాలి
- పార్టీ నేతలకు జగన్ దిశానిర్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలో నిర్వహించిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలో అత్యంత కీలక వ్యాఖ్యలు చేశారు. జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు , ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో

2లో..

# గాంధీ భవన్‌లో గలాటా

## - గల్లాలు పట్టుకుని కొట్టుకున్న నేతలు

- ప్రోటోకాల్ విషయంలో ఫిరోజ్ ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య ఘర్షణ
- అజారుద్దీన్ పక్కన కూర్చునే అంశంలో వివాదం
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన వీహెచ్‌ను నెట్టివేసే యత్నం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ కాంగ్రెస్‌లో వర్గ పోరు మరోసారి రోడ్డున పడింది. గాంధీ భవన్‌లో మంత్రుల సమక్షంలోనే నేతలు బాహాబాహీకి దిగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ నగర కాంగ్రెస్ నేతల మధ్య ప్రొటోకాల్ రచ్చ చిలికి చిలికి గాలివానలా మారి, నేతలు బాహాబాహీకి దిగే వరకు వెళ్లింది. నాంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఫిరోజ్ ఖాన్, కార్వాన్ నేత ఉస్మాన్ అల్ హజ్రీ మధ్య జరిగిన ఘర్షణతో పార్టీ కార్యాలయంలో ఉద్రిక్తత నెలకొంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్ వంటి కీలక నేతలు వేదికపై ఉండగానే ఈ ఘటన

2లో..

## ఇంటింటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

- తొలిదశలో 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ
- కేంద్రమంత్రితో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ప్రతీ గ్రామంలోని ప్రతీ ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం కింద తెలంగాణలో టీ-ఫైబర్ ప్రాజెక్టును అమలు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాతో వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా చర్చించారు. తొలిదశలో తెలంగాణలోని పలు జిల్లాల్లోని 3,089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి పలు కీలక అంశాలను కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య సింధియా దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి, ప్రతీ ఇంటికి బలమైన హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.

2లో..

# పోక్సో కేసులో సీన్ రీ-కన్‌స్ట్రక్షన్

- బాధితురాలు, ఆమె తల్లి స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసుల దర్యాప్తు
- మొయినాబాద్ మండలంలోని ఫామ్‌హౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్
- మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలతో పోక్సో కేసులో అరెస్టయిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులు చర్లపల్లి జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. బుధవారం ఉదయం జైలు నుంచి బయటకు తీసుకువచ్చిన పోలీసులు, తొలుత ఆయనకు మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో

2లో..

## రిజిస్ట్రేషన్ల రద్దీకి చెక్

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అదనపు పనివేళలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో భూముల విలువలను వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నెల

2లో..

## మహానాడులో నారా లోకేశ్ చేసిన 'భారీ ప్రకటన'

- హైబ్రిడ్ విధానంలో టీడీపీ మహానాడు
- వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో తొలిసారి నారా లోకేష్
- మహిళలకు శుభవార్త చెప్పిన లోకేష్



**అమరావతి (ప్రశ్న న్యూస్)**(తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరుగుతున్న తొలి మహానాడులో నారా లోకేష్ మహిళలకు శు భవార్త ప్రకటించారు. టీడీపీలో ఇకపై మహిళలకు 33శాతం సీట్లు కేటాయిస్తామని

3లో..

## తుమ్మిడిహెట్టి వివాదంపై చర్చలకు సిద్ధం

- మహారాష్ట్ర సీఎంకు తెలంగాణ సీఎం రేవంత్ లేఖ
- చర్చల కోసం సమయమివ్వాలని లేఖలో విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక అడుగు వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రాణహిత నదిపై నిర్మించాలని ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు వ్యవహారంపై మహారాష్ట్ర సర్కార్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు సీఎం రేవంత్ రెడ్డి తాజాగా అధికారికంగా ఒక లేఖ రాశారు.తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయం ఇవ్వాలని ఆ లేఖలో సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను కోరారు. అందుకు అనుకూలమైన తేదీని తొందరగా ఖరారు చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత - చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాల్సి ఉంది. మొదటి ప్రతిపాదనలో భాగంగా ఈ తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌ను 152 మీటర్ల ఎత్తు నిర్మించాలని భావించారు.

3లో..

# నాయకులను తయారు చేసే వర్సిటీ తెలుగుదేశం పార్టీ

తీర్చుకుంటున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయం వేదికగా బుధవారం జరిగిన మహానాడు సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు, పార్టీకి దిశా నిర్దేశంతో సీఎం ప్రసంగం సాగింది. రెండు రోజుల పాటు సాగిన వర్కషాప్ మహానాడుకు భారీ స్పందన వచ్చింది. మహానాడు ప్రారంభ సమయంలోనే భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. 1,864 క్లస్టర్ల నుంచి దాదాపు 2.23 లక్షల మంది మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు. వర్క్‌షాప్ మీటింగ్‌పైన కార్యకర్తలు ఎంతో ఆసక్తి కనబరిచారు.

### కార్యకర్తల్లో జోష్ తగ్గలేదు

జై తెలుగుదేశం నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి వర్కషాప్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ, కార్యకర్తల్లో జోష్ తగ్గలేదన్నారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నామని, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా మహానాడును ఈసారి హైబ్రిడ్ పద్దతిలో జరుపుతున్నామని చెప్పారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప మహానాడు విధానం మారలేదన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన టీడీపీ విజన్ పాలిటిక్స్‌కు రూపం ఇచ్చిందన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారికి ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, ధైర్యం, భరోసా కలుగుతుందన్నారు. నాటికి, నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో ఆదరణ మాత్రం చెక్కు చెదరలేదన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా ప్రజల కోసం 45 ఏళ్లుగా టీడీపీ పోరాటం చేస్తూనే ఉందన్నారు. నరహంతకులు పీకలు కోస్తున్నా టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను మాత్రం వదలకుండా అభిమానం చూపారన్నారు. చంద్రయ్య లాంటి కార్యకర్తను ప్రత్యర్థి పార్టీల వారు నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యాడని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనను కూడా అక్రమంగా జైల్లో పెట్టారని, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారని, ఎంతోమంది పార్టీ నేతల్ని, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్ట్ చేశారని వివరించారు. బాధితుల్నే నిందితులుగా చేసినా ఏ టీడీపీ నాయకుడూ, కార్యకర్తా వెనకడుగు వేయలేదని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని ప్రజలు ఆదరించి, ఆశీర్వదించారని చెప్పారు.

### మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర

'మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక నిలబడుతుంది. విద్య, ఉద్యోగం, ఉపాధికి ఆర్థికంగా మహిళలకు వెసులుబాటు ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. దీపం 2.0 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నాం. గత ఏడాది లక్ష మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్‌లుగా తీర్చిదిద్దాం. మరో 5 లక్షల మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్లుగా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. స్వయం ఏపీ పేరుతో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం.మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర. ప్రజా క్షేత్రంలో పోరాడి పార్టీని గెలిపించారు. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేసేలా మహిళా మహనాడుగా ప్రకటిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

### యువతకు విస్తృత అవకాశాలు కల్పిస్తాం

యువత గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'ఏ పాలసీ చేసినా అది యువత కోసమే చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ పాలసీతో యువతకు ఉద్యోగాలు వచ్చాయి. ఎన్నికల సమయంలో ప్రస్తుత టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాష్ట్రమంతటా పర్యటించి యువగళం పాదయాత్రలో హామీలు ఇచ్చారు. దానికి అనుగుణంగా జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆలోచనలకు అనుగుణంగా విధానాలు రూపొందించి అవకాశాలు కల్పిస్తాం, సహకారం అందిస్తాం. ఏఐ, క్వాంటం, స్పేస్, ఏరోస్పేస్, ఆటోమొబైల్, సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ చిరునామాగా ఉంటుంది. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 23 లక్షల మందికి ఉద్యోగాలు కూడా వచ్చేందుకు వీలు కలిగింది. ఇప్పటికే రూ.11.27 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ద్వారా ఆమోదం తెలిపాం. పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ మినరల్స్ , 5 తరం ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి వస్తోంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు ఇక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. కేవలం 36 రోజుల్లోనే ఫైటర్ జెట్ యుద్ధ విమాన తయారీ, టెస్టింగ్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. ఆ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తోనే తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటారు సైకిల్ ప్రాజెక్టు వచ్చింది. ఇది ఇన్ స్పైరింగ్ టైమ్ అని జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ వర్గానికి పిలుపునిస్తున్నాను. యువతకు ఉద్యోగాలు-ఉపాధి వంటి అంశాల్లో వారి కంటే ముందే ఆలోచన చేసి అందుకు అనుగుణంగా విధానాలు రూపొందిస్తున్నాం. ఆకాశమే హద్దుగా యువత రాష్ట్రంలోని అవకాశాలు వినియోగించుకోవాలి. నచ్చిన రంగాన్ని ఎంచుకుని వన్ ఎంట్రప్రెన్యూర్ - వన్ ఫ్యామిలీ లక్ష్యం చేరుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది. 5,757 మంది కానిస్టేబుళ్లను రిక్రూట్మెంట్ పూర్తి చేసిన ప్రభుత్వం మనది. 10 వేలకు పైగా పోస్టులతో 2026 జాబ్ కేలండర్‌ను కూడా విడుదల చేశాం.' అన్నారు.

### సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనకు అర్థం చెప్పాం

'రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 నెలల్లో దాదాపు రూ.63వేల కోట్లకు పైగా మొత్తాన్ని సామాజిక భద్రతా పింఛన్ల కోసం ఖర్చు పెట్టాం. ఇది దేశంలోనే రికార్డు. మరోవైపు రైతన్నను అన్ని విధాలా ఆదుకున్నాం. గత పాలకులు రైతాంగాన్ని నిర్వీర్యం చేశారు. వారికి ఏడాదికి రూ.7,500 మాత్రమే సాయంగా ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.14 వేలను ఏడాదికి అన్నదాత సుఖీభవ కింద ఇస్తున్నాం. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆక్వా రైతులకు ఈ జూన్ మొదటి తేదీ నుంచి యూనిట్ విద్యుత్ రూ.1.50 అవ్వాలని ఆదేశించాం. మన తీరంలో మత్స్య సంపదపై మన మత్స్యకారులకే హక్కులున్నాయి. తీరం మనదే, బోటు మనదే, వేట మనదే అనేలా చర్యలు చేపట్టాం. 200 మెకనైజ్డ్ బోట్లను మత్స్యకారులకు రూ.240 కోట్ల సబ్సీడీపై ఇవ్వాలని నిర్ణయించాం. దివ్యాంగ శక్తి పేరిట ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. గీత, వడ్డెర కార్మికులకు మద్యం దుకాణాలు, గనుల్లో రిజర్వేషన్లు కల్పించాం. ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టుతో వినూత్న మార్పు తీసుకువచ్చాం. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో దీనిని అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తిగత ఆరోగ్య పర్యవేక్షణ కోసం డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమం 'సంజీవని' అమలు చేస్తాం. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా అందరికీ ఆరోగ్య బీమాను కల్పిస్తున్నాం. విద్యారంగంలో ఏపీని రోల్ మోడల్‌గా నిలుపుతున్నాం. పేరెంట్ టీచర్స్ మీటింగ్, పాఠ్యాంశాల్లో మార్పులు వంటివి చేపట్టాం. అలాగే రాష్ట్రంలో ఎంతో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి సంకల్పించాం. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను ఎప్పుటికల్లా పూర్తి చేయాలి, ఎప్పుడు పూర్తి చేయాలనేదానిపై క్యాలండర్ ప్రకటించాం. పోలవరం ప్రాజెక్టును పుష్కరాలకంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ ధ్వంసమైంది. రూ. 1,000 కోట్లతో మళ్లీ నిర్మించాం. హంద్రీనీవా కాలువ వెడలు చేయడం ద్వారా కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. గత ప్రభుత్వం కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో సినిమా సెట్టింగులు వేసి ట్యాంకర్‌తో నీళ్లు ఇచ్చి రైతుల్ని మోసం చేసింది. వెలిగొండ ఫేజ్ వన్ కూడా పూర్తి చేసి మార్కాపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. రాష్ట్రంలో చెరువులు, రిజర్వాయర్లు జలకళతో కళకళ లాడుతున్నాయి. జలధార-జలహారతి ద్వారా భూగర్భజలాలను పెంచేలా వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

### వైసీపీకి రాజధానిపై విజన్ లేదు..విషం కక్కడమే తెలుసు

'రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించలేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. వైసీపీకి రాజధానిపై ఓ విజన్ లేదు. విషం కక్కడమే తెలుసు. ప్రతిపక్షంలో అమరావతికి మద్దతన్నారు. అధికారపక్షంలో మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా పోయాక మావిగన్ అంటున్నారు. వీళ్లను ఏమననాలో తెలీటం లేదు. పార్లమెంటులో చట్టం చేసినా మావిగన్ అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వాళ్లకు గోల్ అంటూ లేదు. వాళ్లదో అడ్డగోలు బ్యాచ్. విశాఖలో రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే విశాఖ రైల్వే జోన్ సాధించాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి నిలబెట్టాం, లాభాల బాట పట్టించాం. వైసీపీ ఓ బ్లఫ్ బ్యాచ్ -- ఫేక్ న్యూస్ బ్యాచ్. వాళ్లు గుంతలు పెట్టి వదిలి పోయిన రోడ్లను, మన ప్రభుత్వంలో మరమ్మత్తులు చేయటంతో పాటు కొత్త రోడ్లను నిర్మిస్తున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ.1.35 లక్షల కోట్ల మేర డిస్కమ్‌లను అప్పుల్లో ముంచారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పాం. తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత పాలకులు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలి వెళ్తే దానిని తొలగించాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. రికార్డులు సరిచేయడానికి 2 ఏళ్లు పట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. నాలా యాక్టును కూడా రద్దు చేశాం. రాజముద్రతో ఇప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపర్ చేయకుండా చర్యలు చేపట్టాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్, ఇంధన కొరత వచ్చింది. ఆక్వా ధరలు పడిపోయాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. మహానాడు ఓ పసుపు పండుగ, ప్రజలకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక. గొడ్డలి పార్టీ డైవర్ట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీని అడ్డుకోలేరు. పేదలకు కావాల్సింది సంక్షేమం... గొడ్డలివేట్లు కాదు. యువతకు కావాల్సింది ఉద్యోగాలు... కత్తి పోట్లు కాదు. రక్తాభిషేకాలు చేసే వారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు. అందుకే గొడ్డలి పార్టీ నెవర్ అగైన్. వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారటం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగటం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్.' అని సీఎం అన్నారు.

### క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్

'దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కేడర్ మనకు ఉంది. క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్ టీడీపీ సొంతం. మన బలం బలగం కేడర్. ఏదైనా పార్టీ ఫస్ట్, క్యాడర్ బెస్ట్. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానం. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశాం. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కోసం కూడా ఆదుకునేలా పార్టీ చర్యలు తీసుకుంటోంది. మై హెల్త్ యాప్ ద్వారా కార్యకర్తలు, వారి కుటుంబం ఆరోగ్యం కాపాడే బాధ్యత పార్టీ తీసుకుంది. ఎథికల్, ఎకనామికల్, ఎంపవర్‌మెంట్ నినాదంతో ముందుకు వెళ్తున్నాం. పార్టీ అధినేతగా నా పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల ఎంపవర్మెంట్ కోసం నిరంతరం పనిచేస్తాం. స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని అందరికీ పిలుపిస్తున్నా. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రజాభిప్రాయానికి కొలమానం. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పనిచేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకుసాగాలి. మనం చేసిన పని ప్రజలకు తెలియచేస్తూ వారిని ఆకట్టుకోవాలి. ఓటు నమోదు చేయించే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి. 'సర్'లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలి. మిత్ర పక్షాలతో సఖ్యతగా, సమన్వయంతో ముందుకు వెళ్దాం. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదాం. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని హితవు పలుకుతున్నాను. ప్రతీ నేతా జనంతో కార్యకర్తలతో మమేకం కావాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మన లక్ష్యం. మహానాడు సాక్షిగా తెలుగు జాతి కోసం పునరంకితం అవుదామని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవాలని అందరికీ తెలియచేస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు. ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది.త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026-27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

## ప్రధానితో విజయ్ భేటీ

జాతీయ గీతం, జాతీయ గేయం రెండింటినీ కలిపి ప్లే చేయాల్సి వచ్చినప్పుడు, వందేమాతరంలోని ఆరు చరణాలను ముందుగా పాడాలని కేంద్ర హోం శాఖ ఈ ఏడాది జనవరిలో ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేయడం గమనార్హం. తమిళనాడు ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందు వందేమాతరం, జనగణమన చివరిగా తమిళ్ తాయ్ వాళుత్తు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.మేకెదాటు వివాదంపై రెండు రాష్ట్రాల సరిహద్దుకు సమీపంలో కర్ణాటక ప్రభుత్వం ఏకపక్షంగా ఆనకట్ట నిర్మించే ఏ ప్రయత్నమైనా కావేరీ జల ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు తీర్పు స్ఫూర్తికి విరుద్ధమని ప్రధానితో విజయ్ అన్నారు. అటువంటి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం కాబట్టి, ఆనకట్ట నిర్మాణానికి అనుమతి ఇవ్వవద్దని జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించాలని విజయ్ మోదీని కోరారు.మేకెదాటు ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన డీపీఆర్‌ను త్వరలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి, ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని కర్ణాటక డిప్యూటీ సీఎండీకే శివకుమార్ ప్రకటించారు. ఈ ప్రాజెక్టును వ్యతిరేకించే హక్కు తమిళనాడుకు లేదని కూడా శివకుమార్ అన్నట్లు సమాచారం. కావేరీ జలాలపై తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా వివాదం కొనసాగుతోంది. మేకెదాటు మరో వివాదానికి కేంద్రంగా మారే అవకాశం ఉంది. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ వైమానిక వ్యవస్థల కేంద్రాన్ని తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కూడా ప్రధాని మోదీకి విజయ్ మరో అభ్యర్థన చేశారు.

## గాంధీ భవన్‌లో గలాటా

జరగడం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేసింది.

### ప్రొటోకాల్ సెగ.. తోపులాట

హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల బలోపేతంపై చర్చించేందుకు గాంధీ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేదికపై కూర్చునే విషయంలో నాంపల్లి, కార్వాన్ నేతల మధ్య వాగ్వాదం మొదలైంది. ఒకరినొకరు దూషించుకుంటూ గల్లాలు పట్టుకునే స్థాయికి గొడవ చేరింది. ఈ క్రమంలో ఉస్మాన్ గట్టిగా తోసేయడంతో ఫిరోజ్ ఖాన్ ఒక్కసారిగా కిందపడిపోయారు. ఇది చూసిన ఫిరోజ్ ఖాన్ అనుచరులు ఆగ్రహంతో ఊగిపోవడంతో గాంధీ భవన్‌లో గందరగోళం ఏర్పడింది.

### మంత్రుల ముందే ఫైటింగ్

వేదికపై ఉన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ నేతలను శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నేతలు ఇరువర్గాలుగా విడిపోయి పరస్పరం నినాదాలు చేసుకుంటూ ఘర్షణకు దిగారు. క్రమశిక్షణతో ఉండాలని మంత్రులు వారించినా ఎవరూ వినకపోవడంతో, పరిస్థితి అదుపు తప్పుతోందని గ్రహించిన నేతలు సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### నగర కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు

హైదరాబాద్ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ, ఇలా గాంధీ భవన్‌లో అందరి ముందే కొట్టుకోవడం కార్యకర్తల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా పాతబస్తీ పరిధిలో పట్టు కోసం ప్రయత్నిస్తున్న తరుణంలో ఇలాంటి ఘటనలు పార్టీకి నష్టం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న పీసీసీ క్రమశిక్షణా కమిటీ, బాధ్యులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ ఘటనపై నివేదిక ఇవ్వాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ నేతల్ని ఆదేశించారు.

## ఓట్లు తగ్గినా, పెరిగినా డేంజరే

నిర్వహించిన కీలక సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం అధికార బలంతో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే అవకాశం ఉందన్నారు. ఇది కేవలం ఓటర్ల జాబితా మార్పు కాదు మన పార్టీ అస్తిత్వానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూలై 24 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఉన్న సమయాన్ని యుద్ధప్రాతిపదికన ఉపయోగించుకోవాలని జగన్ ఆదేశించారు. ఎక్కడ ఓటు తొలగింపునకు గురైనా తక్షణమే ఫామ్-7 ద్వారా రాతపూర్వక అభ్యంతరాలు తెలియజేయాలని, దీనికోసం నియోజకవర్గ స్థాయిలో పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. అక్టోబర్ 1న విడుదలయ్యే తుది ఓటర్ల జాబితానే రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ మరియు పంచాయతీ ఎన్నికలకు ప్రామాణికమని జగన్ స్పష్టం చేశారు. అక్టోబర్ 1 నాటికి మన ఒక్క ఓటు మిస్ అయినా వచ్చే ఐదేళ్ల రాజకీయంపై దాని ప్రభావం ఉంటుంది. అందుకే ప్రతి బూత్ ఇన్‌ఛార్జ్ తమ పరిధిలోని ఓట్లను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి అని దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు అత్యంత కీలకమని, వీటిలో విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జగన్ పిలుపునిచ్చారు. ఏకగ్రీవం అయితే సీరియస్ గా తీసుకుంటానని హెచ్చరించారు. చంద్రబాబు రెండేళ్ల పాలనపై 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ బుక్ లెట్ విడుదల చేశారు. జూన్ 4 నుంచి 12 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 4న మండల కేంద్రాల్లో నిరసనలు, 8 లేదా 9న నియోజకవర్గ కేంద్రాల్లో సదస్సులు, 12న ర్యాలీలు చేపట్టాలని వైఎస్సార్సీపీ శ్రేణులకు సూచించారు. చంద్రబాబుది వెన్నుపోటు కాదని వెన్నుపోట్లని, ప్రజల నిరసనల సెగలు ఆయనకు తగలాలని హితబోధ చేశారు.

## పోక్సో కేసులో సీన్ రీ-కన్‌స్ట్రక్షన్

వైద్య పరీక్షలు నిర్వహించారు. నిందితుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య విచారణ ప్రక్రియను ప్రారంభించారు.

### మొయినాబాద్ ఫాంహౌస్‌లో సీన్ ఆఫ్ అఫెన్స్

వైద్య పరీక్షల అనంతరం భగీరథ్‌ను పోలీసులు నేరుగా మొయినాబాద్‌లోని ఫాంహౌస్‌కు తరలించారు. ఈ ఫాంహౌస్‌లోనే బాధితురాలిపై అఘాయిత్యం జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సీన్ ఆఫ్ అఫెన్స్ ప్రక్రియను పూర్తి చేశారు. ఘటన జరిగిన రోజున ఏం జరిగిందనే అంశంపై నిందితుడి నుంచి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. క్రైమ్ సీన్ రీ-కన్స్ట్రక్షన్‌లో భాగంగా క్షుణ్ణంగా సాక్ష్యాధారాలను సేకరించిన పోలీసులు, ఆ తర్వాత ఆయనను కూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తీసుకువచ్చారు.

### పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో సుదీర్ఘ విచారణ

తదుపరి విచారణ నిమిత్తం బండి భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం 6:30 గంటల వరకు విచారణ కొనసాగినట్లు సమాచారం. మరో రెండు రోజుల పాటు బండి భగీరథ్‌ను పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లోనే ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బాధితురాలి తల్లి చేసిన ఆరోపణలు, సేకరించిన డిజిటల్ సాక్ష్యాధారాలను నిందితుడి ముందు ఉంచి విచారణ కొనసాగించినట్లు సమాచారం. ముఖ్యంగా ఫోన్ డేటా, ఘటన జరిగిన సమయంలో నిందితుడి కదలికలపై పోలీసులు లోతైన ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. డీసీపీ కార్యాలయంలో విచారణ ముగిసిన అనంతరం, నిందితుడిని తిరిగి చర్లపల్లి జైలుకు తరలించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు.

### కీలక విషయాలు రాబట్టనున్న పోలీసులు

కస్టడీ విచారణలో భాగంగా కూకట్‌పల్లి డీసీపీ నేతృత్వంలోని బృందం భగీరథ్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది. ముఖ్యంగా, బాధితురాలితో పరిచయం ఎప్పుడు మొదలైంది? అసలు మీ మధ్య గొడవలకు కారణం ఏమిటి? ఆమెను బెదిరించినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజమెంత? అన్న కోణంలో ప్రాథమిక విచారణ సాగుతోంది. అలాగే, మొయినాబాద్ ఫాంహౌస్‌కు ఎందుకు వెళ్లారు? అక్కడ ఆ రోజు ఎవరెవరు ఉన్నారు? అమ్మాయి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు నీ ఫోన్ నుంచే బయటకు వచ్చాయా? అంటూ పోలీసులు ప్రశ్నించే అవకాశం ఉంది. వీటితో పాటు, అరెస్టుకు ముందు 9 రోజుల పాటు ఎక్కడ తలదాచుకున్నారు? ఎవరెవరు ఆశ్రయం ఇచ్చారు? అనే అంశాలపై కూడా ఆరా తీస్తున్నారు.మరీ ముఖ్యంగా, "నువ్వు ఏ తప్పు చేయకపోతే ఫోన్‌లోని డేటా, వాట్సాప్ చాట్‌లను ఎందుకు డిలీట్ చేశావ్?" అనే ప్రశ్నకు నిందితుడి నుంచి స్పష్టమైన సమాధానం రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. రిట్రీవ్ చేసిన డిజిటల్ సాక్ష్యాధారాలను నిందితుడి ముందు ఉంచి విచారణ కొనసాగిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## ఇంటింటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

అదే సమయంలో అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రాం అమలుకు సంబంధిత ఒప్పందాన్ని వెంటనే కుదుర్చుకోవడం పెండింగ్‌లో ఉన్న నిధులను వేగంగా విడుదల చేయడం వంటి అంశాలపై కీలక చర్చలు జరిపారు. ప్రతీ మండలం నుంచి ప్రతీ గ్రామ పంచాయతీ రింగ్ నెట్‌వర్క్ ఆస్తులను డిజిటల్ భారత్ నిధికి బదిలీ చేసేందుకు స్పష్టమైన విధానం ఏర్పాటు చేయడంపై జ్యోతిరాధిత్య సింధియాతో రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణకు కేంద్రం అన్నివిధాలుగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంగా అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ సజావుగా అమలు చేయడంపై కేంద్రమంత్రి దృష్టికి కొన్ని కీలక అంశాలను సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్ కింద తెలంగాణలో టీ ఫైబర్ ప్రాజెక్టు అమలుపై ముఖ్యమంత్రి కేంద్రమంత్రితో చర్చించారు.

తెలంగాణ ఆశిస్తున్న లక్ష్యాన్ని సాధించడానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా తెలంగాణ ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దాని ద్వారా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం తద్వారా రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా విస్తృతమైన హై స్పీడ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి పరుచుకోవడానికి వీలుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏకీకృత డిజిటల్ విధానం వల్ల టీ ఫైబర్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ ప్రతి గ్రామ పంచాయతీని అనుసంధానిస్తూ రింగ్ ఆర్కిటెక్చర్‌గా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. రింగ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఒక మార్గంలో నెట్‌వర్క్ అంతరాయం ఏర్పడినా.. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిరంతరం సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోనున్నారు.

దీనివల్ల గ్రామీణ తెలంగాణకు అంతరాయం లేకుండా హై స్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో నెట్‌వర్క్ దెబ్బతిన్న ఉమ్మడి నిజామాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లోని 3089 గ్రామాలకు డిజిటల్ కనెక్టివిటీని పునరుద్ధరించనున్నారు. అమెండెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కింద గ్రామాలను అనుసంధానిస్తూనే భవిష్యత్తు అవసరాలకు సరిపడే ఫైబర్ నెట్ వర్క్ మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్రంలోని హై స్పీడ్ నెట్‌వర్క్ అందుతున్న ఇతర ప్రాంతాలకు సమంగా సేవలు అందించవచ్చని పేర్కొన్నారు.

## రిజిస్ట్రేషన్ల రద్దీకి చెక్

29వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పని వేళలను ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకూడదని, ఎవరూ ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



### రిజిస్ట్రేషన్ ప్రక్రిలో వేగం పెంచాం

'ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత, సౌకర్యం మూడు ప్రధాన లక్ష్యాలు'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రేషన్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అదనపు సమయంతో పాటు మరిన్ని రోజులు కూడా పని వేళలను పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరిగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి ఎక్కడా ఆలస్యం లేకుండా సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సౌకర్యవంతమైన సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని రాష్ట్ర రిజిస్ట్రేషన్ల ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

## తుమ్మిడిహెట్టి వివాదంపై చర్చలకు సిద్ధం

2016 ఆగస్ట్ 23వ తేదీన జరిగిన ఇంటర్ స్టేట్ బోర్డు సమావేశంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అవసరమైన అనుమతులకు సహకారం అందిస్తామని కూడా మహారాష్ట్ర సర్కార్ అప్పట్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ఇటీవలె నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ అంశాన్ని పున:సమీక్షించింది. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణులు ఇచ్చిన సూచనలతో ఒక అంచనాకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తాజాగా లేఖ రాశారు. అందుకే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని సీఎం రేవంత్ రెడ్డి తన లేఖలో ప్రస్తావించారు. 148 మీటర్ల కంటే కొంత ఎక్కువ ఎఫ్ఆర్ఎల్‌ను పరిశీలించినా మహారాష్ట్రలో ముంపు ప్రభావం తక్కువగానే ఉంటుందని సీఎం రేవంత్ వివరించారు. ఎఫ్ఆర్ఎల్ పెరిగితే గ్రావిటీ ద్వారా తెలంగాణకు నీటిని తెచ్చుకునే వీలు ఉంటుందని లేఖలో ప్రస్తావించారు.

## మహానాడులో నారా లోకేశ్ చేసిన 'భారీ ప్రకటన'

ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినా, పొందకపోయినా వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరుపున మహిళలకు 33 శాతం అసెంబ్లీ, లోక్ సభ సీట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. బిగ్ అనౌన్స్‌మెంట్ అంటూ బుధవారం ఉదయం పోస్టు పెట్టిన నారా లోకేష్ అనుకున్న విధంగానే మహిళలకు సూపర్ న్యూస్ వినిపించారు మహానాడులో దీనికి సంబంధించిన తీర్మానాన్ని నారా లోకేష్ ప్రవేశపెట్టారు. మనకు మరింత మంది మహిళా శాసనసభ్యులు,మహిళా నాయకులు, మహిళా విధాన నిర్ణేతలు అవసరమన్న లోకేష్, టీడీపీ భవిష్యత్తును నడిపించడంలో మహిళలు పురుషులతో కలిసి నడుస్తారని అన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుని విపక్షాలు మహిళా సాధికారతకు సహకారం అందించలేదని లోకేష్ ఆరోపించారు. చాలా పార్టీలు ఎన్నికల సమయంలో మహిళా సాధికారత గురించి మాట్లాడతాయని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంగతిని మర్చిపోతారని లోకేష్ విమర్శించారు. కానీ తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారం కోసం నిరంతరం కృషి చేస్తూ ఉందన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు, పద్మావతి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు వంటి అంశాలు టీడీపీ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలేనని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో పాటుగా మహిళల కోసం దీపం పథకం వంటివి తీసుకొచ్చామని వివరించారు. ఇదే సమయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైనా నారా లోకేష్ విమర్శలు కురిపించారు. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని నారా లోకేష్ సవాల్ విసిరారు. మరోవైపు పొదుపు చర్యలలో భాగంగా టీడీపీ తన ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తోంది. ఆన్ లైన్ ద్వారా మహానాడు నిర్వహిస్తున్నారు. అయితే సంప్రదాయకంగా ఉన్నట్లే తీర్మానాలు, చర్చ, ఆమోదం ఉండనున్నాయి. బుధవారం రోజు నుంచి మహానాడు ప్రారంభమైంది.

## వైభవోపేతంగా శ్రీ గోవిందరాజస్వామివారి గరుడసేవ

### గరుడవాహనంపై దివ్యమంగళ రూపంలో భక్తులను కటాక్షించిన గోవిందుడు

### గోవింద నామస్మరణలతో మారుమోగిన తిరుపతి మాడవీధులు

తిరుపతి(ప్రశ్న న్యూస్) శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం రాత్రి నిర్వహించిన విశేష గరుడవాహనసేవ అత్యంత వైభవోపేతంగా జరిగింది. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై శ్రీ గోవిందరాజస్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సర్వాభరణ భూషితుడై, దివ్య కాంతులు వెదజల్లుతూ గరుత్మంతునిపై వెలసిన శ్రీ గోవిందుడు భక్తులకు కనువిందు చేశారు. "గోవిందా... గోవిందా..." నామస్మరణలతో తిరుపతి మాడవీధులు ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయాయి. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో గరుడవాహనసేవకు విశిష్టమైన స్థానం ఉంది. గరుడవాహనంపై దర్శనమిచ్చే స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శిస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. వేదాలు, ఆచార్యులు గరుడుడిని వేదస్వరూపుడిగా వర్ణించారు. గరుత్మంతుని రెక్కలు వేదాల నిత్యత్వానికి, అపౌరుషేయత్వానికి ప్రతీకలని కొనియాడారు. గరుడుని సేవాభావం, మాతృభక్తి, సత్యనిష్ఠ, నిష్కళంకత, ఉపకారగుణం సమాజానికి ఆదర్శప్రాయమని పండితులు పేర్కొన్నారు. జ్ఞానవైరాగ్యాలను కోరుకునే భక్తులు జ్ఞాన, వైరాగ్యరూపమైన రెక్కలతో విహరించే గరుడుని దర్శించి అభీష్టసిద్ధిని పొందుతారని విశ్వసిస్తారు. అందుకే గరుడసేవకు ఎనలేని మహిమ, విశిష్టత ఏర్పడ్డాయి.





### భక్తి సంగీతాలతో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత, హరికథ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాలతో తిరుపతి మాడవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

### 8 గొడుగులు విరాళం

తమిళనాడు రాష్ట్రం తిరువంద్రవూరుకు చెందిన శ్రీ భాష్య కార్ల కైంకర్య ట్రస్ట్ వ్యవస్థాపకులు దినేష్ కుమార్ 8 గొడుగులను టిటిడి ఏఈవో ఏబీ నారాయణ చౌదరికి అందించారు.
ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎవ్వో శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రగతే చేరికలకు కారణం

- చొప్పదండి ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం
- ఎమ్మెల్యే సత్యం సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు
- మండలాన్ని కాంగ్రెస్ ఖిల్లాగా మారుస్తాం
- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : కొమ్మనబోయిన సువీన్ యాదవ్




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన 4వ వార్డు సభ్యులు దూస రాజశేఖర్, మైదాపు సాయి కృష్ణ, నల్లాల శ్రీకాంత్, 8వ వార్డు సభ్యులు సవానపెల్లి విక్రమ్ కిషోర్, సవనపెల్లి వినయ్, సవనపెల్లి శ్రీకాంత్, సవనపెల్లి మధు



తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మండల అధ్యక్షులు సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. వెంకట్రావుపల్లి నాయకుల చేరికతో గ్రామంలో కాంగ్రెస్ మరింత బలపడిందన్నారు. రాబోయే రోజుల్లో బోయినిపల్లి మండలాన్ని కాంగ్రెస్ కంచుకోటగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి సర్పంచ్ ఇరువాల సంధ్య - మహేందర్, పొనుగంటి ఇంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్, మొగులోజి రజినీకాంత్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొయ్య కాల్లను కాల్చితే నేల సారం నష్టం


- వరి కొయ్యకాల్లు కాల్చొద్దు.. భూమిలో కలియదున్నండి
- భూమి సారాన్ని పెంచే పచ్చిరొట్ట పంటలు
- మండల వ్యవసాయ అధికారి : ప్రణీత



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) వానాకాలం పంటల కోసం రైతులు వరి కొయ్యకాల్లను కాల్చకుండా రోటవేటర్‌తో భూమిలో కలియదున్నాలని బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రణీత సూచించారు. ఎకరానికి 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేస్తే వరి కొయ్యకాల్లు త్వరగా మురుగుతాయని తెలిపారు. ఒక టన్ను వరి కొయ్యకాల్లు మురగడం వల్ల 386 కిలోల సేంద్రియ కార్బనం నేలకు అందుతుందని చెప్పారు. వరి కొయ్యకాల్లు కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు, సేంద్రియ కార్బనం నశిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా మంటలు వ్యాపించి మోటార్లు, పైపులు, వైర్లు, పశువుల కొట్టాలు దగ్ధమయ్యే ప్రమాదం ఉండటంతో పాటు రైతుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. రైతులు వేసవి లోతు దుక్కులు చేసుకోవాలని, పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగను ఎకరానికి 12 కిలోల చొప్పున విత్తి పూత దశలో కలియదున్నితే 6 నుంచి 8 టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభిస్తుందని తెలిపారు. దీంతో ఎకరానికి రెండు బస్తాల యూరియాను ఆదా చేసుకోవచ్చని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఆకాశం ఏనాటిదో... అనురాగం ఆనాటిది





ఆకాశం ఎప్పటి నుంచి ఉందో ఎవరికీ తెలియదు. సూర్యుడు ఉదయించిన మొదటి క్షణం నుంచీ, చంద్రుడు నీటిలో తన ప్రతిబింబాన్ని చూసుకున్న తొలి రాత్రి నుంచీ ఆ నీలి ఆకాశం అలా అనంతంగా, అమోఘంగా, అనాదిగా విస్తరించుకొని ఉంది. అచ్చు అలాగే, ఈ కాలగమనంలో భూమిపై పరుచుకొని ఉన్న మానవ అనురాగమూ అంతే పురాతనమైనది, అంతే అనంతమైనది. ప్రేమ అనే మాటకు నిజమైన అర్థం వెతుకుతూ వేల మైళ్ళు ప్రయాణించే మానవుడికి చివరికి బోధపడే పరమార్థం ఒక్కటే అది ఎక్కడో బాహ్య ప్రపంచంలో లేదు, అది అతని అంతరాత్మలోనే నిత్యం వెలుగుతూ, వేలుకొని ఉంది. మన పురాణాలు, ఇతిహాసాలు, మన పూర్వ కవుల హృదయ గర్భం నుంచి పుట్టిన ప్రబంధాలు ఇవన్నీ మానవ అనురాగానికి అద్దం పట్టిన అద్భుత దృశ్యాలు. నన్నయ సరస భారతి మొదలు శ్రీనాథుని వీర రస ప్రవాహం వరకూ, పోతన భక్తి పారవశ్యం నుంచి వేమన యదార్థ తత్త్వం వరకూ ప్రేమ ఒక్కో కవి గొంతులో ఒక్కో రూపం దాల్చింది. ఆ యుగకర్తలు సమాజానికి చాటి చెప్పిన సత్యం ఒక్కటే ప్రేమ లేని మానవ జీవితం ఒక మూసిన పుస్తకం వంటిది; దానిలో అక్షరాలు అందంగా అమర్చబడి ఉన్నా, చదవడానికి ఎలాంటి భావమూ, అర్థమూ లభించదు. ఆ భావమే మనిషిని మనిషిగా నిలబెడుతుంది. తెలుగు సాహిత్యం శతాబ్దాలుగా మాట్లాడిన ప్రేమ కేవలం స్త్రీ-పురుష సంబంధానికి మాత్రమే పరిమితమైనది కాదు. లాలించే తల్లి ప్రేమ, రక్షించే తండ్రి ఆప్యాయత, తోడుండే మిత్రుని వాత్సల్యం, పుట్టిన భూమి మీది మమకారం, ప్రాణం కన్నా మిన్నయైన దేశంపై అనుబంధం ఇవన్నీ ఆ అనురాగం యొక్క వేర్వేరు ముఖాలే. జీవితంలో ఒక్కో ముఖం ఒక్కో దీపంలా మెరిసి, సంసారమనే గృహాన్ని నలుదెసలా వెలుతురుతో నింపుతుంది. ఈ వెలుగు ఉన్నంత కాలం మనిషి ఒంటరివాడు కాలేడు. ఆకాశం ఏనాటిదో ఆ చిన్న మాటలో ఎంత లోతైన అంతర్లీన తత్త్వం దాగి ఉందో గమనించారా! ఆకాశం పుట్టుకకు మన దగ్గర ఎలాంటి శాస్త్రీయ ప్రమాణాలూ లేవు. అది మనం పుట్టక ముందే ఉంది, మన తరువాత కూడా అలాగే ఉంటుంది. మనం ఈ భూమిని వీడి పోయినా అది అలా అదే నీలిమతో, అదే శాంతితో విశ్వమంతా వ్యాపించి ఉంటుంది. మానవ అనురాగమూ అంతే. మన జాతి మొదటిసారి ఈ భూమిపై అడుగు పెట్టిన ఆదిమ కాలం నుంచీ అది ఉనికిలో ఉంది. ఆనాటి ఆదిమ మానవుడు గుహల గోడలపై రంగులతో చిత్రాలు వేసినప్పుడు, గుండెల్లోని భావాన్ని వ్యక్తపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. అది కూడా ఒక రకమైన ప్రేమ వ్యక్తీకరణే తాను చూసిన అందాన్ని, తాను అనుభవించిన ఆనందాన్ని భవిష్యత్తు తరాలకు పంచాలనే ఆరాటం. ఆ ఆకాంక్ష నిఖార్సైన ప్రేమ తప్ప మరేదీ కాదు. మనిషి ఎంత పరిణమించినా, నాగరికత ఎంత విపరీతంగా ముందుకు వెళ్ళినా, సాంకేతిక విప్లవాలు నిత్య జీవితాన్ని శాసిస్తున్నా ఒక తల్లి తన పిల్లాడిని గుండెలకు హత్తుకొని జోలపాడి నిద్రపుచ్చే తీరు మాత్రం అస్సలు మారలేదు. ఒక ప్రేమికుడు తన ప్రియురాలి పేరును గుండెలపై, రాళ్ళపై చెక్కే ఆ తపన ఏమాత్రం తగ్గలేదు. వయసు మళ్ళిన ఒక వృద్ధుడు తన దివంగత భాగస్వామి జ్ఞాపకాలను కౌగిలించుకొని ఏడ్చే వేదన, ఆ కన్నీటి తడి ఇప్పటికీ ఆగలేదు. ఎందుకంటే కాలం మారినా ప్రేమ యొక్క మూల స్వభావం మారదు. అది అనంతమైన ఆకాశం లాంటిది ఋతువులను బట్టి రంగులు మారవచ్చు, కానీ ఆకాశం ఎప్పుడూ స్థిరంగా ఉంటూనే ఉంటుంది. మన తెలుగు సంస్కృతిలో అనురాగానికి ఒక పవిత్రమైన, ఉన్నతమైన స్థానం ఉంది. గోరుముద్దలతో అమ్మ పెట్టే మొదటి మెతుకు నుంచీ, రాత్రి పూట చందమామను చూపిస్తూ అమ్మమ్మ చెప్పే కథల వరకూ అనురాగం మన రక్తంలో ఒక ప్రవాహంలా సాగుతుంది. పచ్చని పందిళ్ళ కింద వైభవంగా జరిగే పెళ్ళిళ్ళలో, పూజారి పఠించే వేద మంత్రాల మధ్య, వధూవరులు చేయి చేయి పట్టుకొని అగ్ని సాక్షిగా చేసే ప్రదక్షిణలలో ఆ పవిత్ర అనురాగమే నిరంతరం ప్రతిధ్వనిస్తుంది. కానీ, ఆధునిక డిజిటల్ యుగంలో అనురాగానికి ఒక తెలియని సంక్షోభం వస్తున్నదేమో అని పెద్దల్లో ఆందోళన కలుగుతోంది. స్మార్ట్‌ఫోన్ తెరల వెనుక దాగిన కృత్రిమ సంబంధాలు, కేవలం సందేశాల (వీవంఖిస్త్రవం) ద్వారా పంచుకొనే ముక్కల మాటలు, ఎమోజీలుగా మారిపోయిన మనోభావాలు ఇవన్నీ అనురాగపు లోతును, మనుషుల మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని తగ్గిస్తున్నాయా? అని ఒకప్పుడు మేధావులు భయపడ్డారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆ భయం నిజం కాదు. ఆకాశాన్ని మనం ఎంత ఎత్తుకు పొడిగించినా, అది అదే ఆకాశం. అనురాగాన్ని ఎన్ని ఆధునిక మాధ్యమాల ద్వారా వ్యక్తపరిచినా, అది అదే స్వచ్ఛమైన అనురాగం. ఒక నగరంలో ఒంటరిగా ఉంటున్న యువకుడు గ్రామంలో ఉన్న తన తల్లికి వాట్సాప్‌లో అమ్మా, భోజనం చేశావా? అని ఆప్యాయంగా అడిగినప్పుడు ఆ అక్షరాల వెనుక ఉన్నది అనురాగమే. ఒక కుమార్తె విదేశాల నుండి తండ్రి పుట్టిన రోజున వీడియో కాల్ చేసి, తండ్రి ముఖం చూడగానే కళ్ళు నీరు నింపుకొన్నప్పుడు ఆ కన్నీటి చుక్కల్లో మెరిసేది అనురాగమే. ఇక్కడ రూపం మారింది, మాట్లాడే మాధ్యమం మారింది, కానీ గుండెల్లోని లోపలి స్పందన మాత్రం అస్సలు మారలేదు. అది ఎప్పటికీ మారదు కూడా. అదే అనురాగపు అసలు రహస్యం. తెలుగు భాషకు ఉన్న పరమ వరం ఏమిటంటే ఇక్కడ హృదయ భావాలను వ్యక్తపరచడానికి కేవలం ప్రేమ అనే ఒక్క మాట మాత్రమే లేదు. అనురాగం, ప్రణయం, వాత్సల్యం, ఆప్యాయత, మమకారం, మోహం, భక్తి, స్నేహం ఇన్ని అద్భుతమైన పదాలతో మనవాళ్ళు భావాలను ప్రకటిస్తారు. ఒక్కో పదానికి ఒక్కో మానసిక లోతు ఉంది, ఒక్కో అద్భుతమైన అనుభూతి పొర ఉంది. ఆ పొరల్లోకి వెళ్ళి ఆస్వాదించినప్పుడే తెలుగు మనిషి హృదయపు సాంస్కృతిక సంపద ఏమిటో ప్రపంచానికి అర్థమవుతుంది. అందుకే పెద్దలు చెప్పారు. మొదట ప్రేమించడం నేర్చుకో మిగిలినదంతా దానంతట అదే నీ వెనుక వస్తుంది. ఈ జగత్తులో ఆకాశం ఉన్నంత కాలం అనురాగం సజీవంగా ఉంటుంది, అనురాగం ఉన్నంత కాలం మానవ జీవితం అత్యంత అర్థవంతంగా సాగుతుంది. భగవద్గీతలో పరమాత్ముడైన శ్రీకృష్ణుడు అర్జునుడికి ఉపదేశించిన పరమ తత్త్వసారం కూడా ఈ అనురాగపుబాటనే సూచిస్తుంది. "మయిసర్వమిదంప్రోతంసూత్రేమణిగణాఇవ" అంటే ఒకే సూత్రంలో (దారంలో) నవరత్న మణులు అన్నీ చక్కగా పొగైనట్టు, ఈ సమస్త సృష్టి మొత్తం నాలో ఇమిడి ఉంది అని పరమాత్మ పలికాడు. ఆ సృష్టిని కలిపి ఉంచే అదృశ్య సూత్రమే అనురాగం. అది విశ్వాన్ని ఒకే అందమైన పటంగా కుట్టే బలమైన దారం. ఒకవేళ ఆ దారం తెగిపోతే, మానవ సంబంధాలూ, ఈ సమస్త సృష్టి ముక్కలై చెల్లాచెదురవుతుంది. రామాయణ మహాకావ్యంలో శ్రీరాముడు సీతాదేవిని వెతుకుతూ లంక వరకూ అడవులు, కొండలు తిరిగాడు అది కేవలం ఒక రాజ్య విస్తరణ కోసమో, రాజకీయ యుద్ధమో కాదు,అది స్వచ్ఛమైన అనురాగపు జ్వాల. మహాభారతంలో కుంతీదేవి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ, తన కొడుకులకు ధర్మ మార్గంలో నడవాలని ధైర్యం నూరిపోస్తూ కంటి కన్నీళు ్ళ లోపలే దాచుకొంది అది కన్నతల్లి అనురాగపు పరాకాష్ఠ. ఇవన్నీ కేవలం పాత కావ్యాలలోని కల్పిత పాత్రలు కాదు, అవి ప్రతి యుగంలో మన నిత్య జీవితాలలో కనిపించే యథార్థ ప్రతిబింబాలు. నేటి ఆధునిక తరానికి ఈ అనురాగపు గొప్పతనాన్ని, సందేశాన్ని అందించాలంటే, సమాజంలో పాత్రలు మారవచ్చు, చెప్పే కథల విధానం మారవచ్చు, కానీ ప్రేమ యొక్క మూల సారాంశాన్ని మాత్రం మనం భద్రంగా నిలబెట్టాలి. ఇంట్లోని వృద్ధులైన పెద్దలను గౌరవంతో ఆదరించడం, తోటి స్నేహితులతో ఎటువంటి కపటం లేకుండా నిజాయితీగా మెలగడం, చుట్టూ ఉన్న పర్యావరణాన్ని, మూగజీవాలను ప్రేమించడం, ఈ సమాజంలో ఆకలితో, బాధలతో అలమటిస్తున్న ప్రతి మనిషి పట్ల సానుభూతి చూపడం ఇవన్నీ ఆ అనురాగం యొక్క విభిన్న రూపాలే. ఆకాశం ఎంత విశాలంగా, హద్దులు లేకుండా ఉంటుందో, మనిషిలోని అనురాగమూ అంత విశాలంగా ఉండాలి. అది కేవలం ఒక వ్యక్తికో, లేదా ఒక కుటుంబానికో మాత్రమే పరిమితం కాకూడదు. ప్రవహించే నది ఎప్పుడూ ఒకే చోట ఆగిపోదు అది నిరంతరం పారుతూ, కొండలను దాటుకుంటూ ముందుకు సాగుతుంది, ఎండిన పొలాలకు కొత్త జీవం పోస్తుంది. అనురాగమూ అంతే అది ఒకే చోట నిలబడిపోతే మురిగిపోతుంది. ఆ భావాన్ని ఇతరులకు పంచినకొద్దీ అది మరింత పెరుగుతుంది, హృదయంలో పెంచినకొద్దీ జీవితం ప్రకాశిస్తుంది. ఇది ప్రకృతి నేర్పిన అమూల్యమైన నియమం, సృష్టి యొక్క పరమ రహస్యం. ఒక అందమైన పువ్వు తోటలో వికసించినప్పుడు అది కేవలం తనను నాటిన తోటమాలి కోసం మాత్రమే వికసించదు అది దారిపోయే ప్రతి ఒక్కరికీ, ప్రకృతికి తన సుగంధాన్ని ఉచితంగా అందిస్తుంది. ఒక చిన్న దీపం చీకటి గదిలో వెలిగినప్పుడు అది ఒక మూలను మాత్రమే వెలిగించి ఊరుకోదు అది తన చుట్టూ ఉన్న అన్ని దిశలలో వెలుతురును సమానంగా పంచుతుంది. అనురాగ స్వభావం కూడా సరిగ్గా అలాంటిదే అది విశ్వమంతా పరివ్యాపించే గుణం కలది, అది ఎన్నటికీ సంకుచితమైనది కాదు. ఈ గొప్ప అనురాగపు పాఠాన్ని నేటి తెలుగు సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ మరచిపోవద్దు. మనం ఎంత ఆధునికులమైనా, ఎంత ఎత్తుకు ఎదిగినా, ఎంతటి డిజిటల్ జగత్తులో విహరిస్తున్నా రోజులో కనీసం ఒక్కసారైనా కాసేపు ఆగి, మన చుట్టూ ఉన్న మనుషులను, వారి కష్టసుఖాలను గమనించి, వారి పట్ల ఆప్యాయత చూపించడం అలవాటు చేసుకోవాలి. ఎదుటివారి బాధను పంచుకోవడమే మనిషిగా ఈ భూమిపై జీవించడంలోని అసలైన సార్థకత. ఒక సృజనాత్మక సాహిత్యవేత్త మనసు ఎప్పుడూ ఒక నిర్మలమైన అద్దం వంటిది అది సమాజంలోని మంచి చెడులను నిష్పక్షపాతంగా ప్రతిబింబిస్తుంది. ఆ అద్దంలో అనురాగం, మానవత్వం స్పష్టంగా ప్రతిఫలించినప్పుడే ఆ సమాజం శారీరకంగా, మానసికంగా ఎంతో ఆరోగ్యంగా ఉందని మనకు అర్థమవుతుంది. నేటి తెలుగు సాహిత్యంలో, కవిత్వంలో అనురాగం గురించి, మానవ విలువల గురించి నిరంతరం రాస్తున్న రచయితలు, కవులు చేస్తున్న ఈ అక్షర తపస్సు సమాజానికి అత్యంత అవసరమైనది. వారు సమాజపు చీకట్లను తొలగించడానికి ఒక ఆశావహ దీపాన్ని వెలిగిస్తున్నారు, రేపటి తరం కోసం ప్రేమ అనే ఒక పవిత్రమైన బీజాన్ని నాటుతున్నారు. చివరగా మనం గ్రహించవలసిన, గుర్తుపెట్టుకోవలసిన నిజం ఇది కాలప్రవాహంలో మనం ఆకాశాన్ని చేతులతో పట్టి నిలిపి ఉంచలేం, కానీ మన హృదయాలలోని అనురాగాన్ని మాత్రం కలకాలం నిలిపి ఉంచగలం. తోటివారికి మనం చేసే ప్రతి చిన్న మేలు, మన నోటి నుండి వచ్చే ప్రతి ఓదార్పు మాట, మనం ఇతరుల వైపు చూపే ప్రతి చిరునవ్వు ఇవన్నీ భవిష్యత్తు తరాలకు మనం ఆస్తిగా అందించే అపురూపమైన అనురాగపు వారసత్వం. ఈ సాంస్కృతిక వారసత్వం ఎప్పటికీ నశించదు. నింగిలో ఆకాశం ఉన్నంత కాలం ఈ భూమిపై మానవత్వం నిలిచి ఉంటుంది. కావున, ఇవాళ, ఇప్పుడే, ఈ క్షణమే మీ పక్కన ఉన్న తోటి మనిషిని ప్రేమతో గుర్తించండి. వారి కళ్ళల్లోకి కరుణతో చూడండి. వారికి అవసరమైన ఆప్యాయతను, అనురాగాన్ని నిస్వార్థంగా ఇవ్వండి. ఆకాశం ఏనాటిదో... అనురాగం ఆనాటిది అది ఎప్పుడూ పాతబడిపోదు, కాలం మారినా ఎన్నటికీ నిరసింపబడదు. అది మనిషి జీవితపు తొలి శ్వాస, ఆ దేవుడు మనకు ప్రసాదించిన జీవితపు చివరి ఊపిరి.

# మృతుని కుటుంబానికి పద్మశాలి యువజన సేవా సంఘం పరామర్శ - బియ్యం వితరణ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించారు. సంఘ సభ్యుడు ఊరగొండ లక్ష్మణ్ తండ్రి ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా, బుధవారం సంఘ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం సంఘం తరపున కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు తడుక రామానుజం, ఉపాధ్యక్షుడు దూస శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బిల్ల రవి, ఆడెపు రాజమౌళి, సుంచు ఆదిత్య, దూస రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో చేనేత కార్మికురాలు మృతి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికురాలు బిల్ల లక్ష్మీ (65) బుధవారం వడదెబ్బ తాకిడికి గురై మృతి చెందింది. తీవ్ర ఎండల మధ్య రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన ఆమె అస్వస్థతకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. మృతురాలు నిరుపేద చేనేత కుటుంబానికి చెందినవారు. చేనేత పనుల ద్వారానే కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగించేవారు. లక్ష్మీ మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆలయ మహిళా ఉద్యోగిపై దుర్భాషలు - విలేకరిపై కేసు నమోదు

**- చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగిని విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు వేములవాడకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా విలేకరి బుడంగారి మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు, బాధిత మహిళా ఉద్యోగి కలిసి అందజేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. "విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను అడ్డుకోవడం, అసభ్య పదజాలంతో దూషించడం వంటి ఘటనలు చట్టరీత్యా నేరం. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నాం. చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు" అని సీఐ వీరప్రసాద్ తెలిపారు.

# తల్లి జ్ఞాపకార్థం వైకుంఠ రథం విరాళం

**- శేగారి వేంకటమ్మ జ్ఞాపకార్థం**



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామానికి శేగారి వేంకటమ్మ జ్ఞాపకార్థంగా వారి భర్త పెంటయ్య కుమారుడు కోడలు నీలిమ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కలిసి ఉచిత వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటిక స్థలం వరకు వెళ్లడానికి అంతిమయాత్రకు ఇబ్బందులు పడుతున్నారు అందుచే గ్రామానికి శేగారి వేంకటమ్మ జ్ఞాపకార్థంగా వైకుంఠ రథాన్ని కొనుగోలు చేసి బుధవారం గ్రామస్తులకు అందజేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదసు శ్రీనివాస్ తాజా సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్ కలిసి షెగరి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ సందర్భంగా శేగారి శ్రీనివాస్ మాట్లాడుతూ తన తల్లి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని వైకుంఠ రథాన్ని అందజేశానన్నారు. సామాజిక సేవలోనే సరైన తృప్తి ఉంటుందని పేర్కొన్నారు గ్రామంలో రూపాయి తీసుకోకుండానే వైకుంఠ రథం అందుబాటులో ఉంచుతామని గ్రామపంచాయతీ పాలకవర్గం తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ పంతులు ఆందోల్ నర్సింలు నరేందర్ రెడ్డి పాల రమేష్ గౌడ్ ధర్మ రెడ్డి సుధాకర్ రావు అశోక్ మల్లేశం రామచంద్ర రెడ్డి వెంకటరెడ్డి స్వామి పాల రాములు గౌడ్ గ్రామ ప్రజలు శేగారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తడగొండ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**- బోయినిపల్లి ఎస్సై : రమాకాంత్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం మధ్యాహ్నం సమయంలో డబ్బులు పెట్టుకొని "3 కార్డ్స్" పేకాట ఆడుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు బోయినిపల్లి ఎస్సై ఎన్. రమాకాంత్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో ధుంప మహేష్, శివరాత్రి పవన్, చల్లా జగన్, కుంచెం అనిల్ కుమార్‌ను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2,170 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు.

# రోగులకు వైద్యసేవలు చేసిన - ఎమ్మెల్యే మురళి నాయక్

**ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల ఆస్తి.**

**ఒక్కరికి ఇబ్బంది కలిగిన సహించేది లేదు**

**విద్యా ,వైద్య అభివృద్ధే రేవంత్ సర్కార్ లక్ష్యం**

**జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్.**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందికి వార్నింగ్**

**రోగులకు వైద్యసేవలు చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్**



మహబూబాబాద్ (ప్రశ్న న్యూస్) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఇది ప్రజల ఆస్తి అని ఇందులో పని చేసే ప్రతి వైద్యుడు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని ఎమ్మెల్యే మురళి నాయక్ వైద్య సిబ్బందికి హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డులలో పర్యటించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా పలువురు రోగులు వైద్యులు సమయానికి రావడం లేదని పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ వైద్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బంది కలిగితే చర్యలు తప్పవన్నారు. లక్షల రూపాయలు జీతాలను ప్రజలు చెల్లిస్తున్న పన్ను ద్వారా తీసుకుంటు ఎందుకు ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మందలించారు. గత పదేళ్లలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడిందని దీంతో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యారని వైద్యం అందక ప్రభుత్వ దవఖానలో సరైన మెరుగైన సౌకర్యాలు లేక నానాఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 ఏళ్లలో పేద ప్రజలకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్య రంగానికి రేవంత్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే మానుకోట జిల్లాలో 300 పడకల ఆసుపత్రి, డైలసిస్ సెంటర్, మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ఇలా ఎన్నో రకాల వైద్యసాదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఇకనుండి ప్రభుత్వ ఆసుపత్రి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.. దీంతోపాటుగా స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల అటెండెన్స్ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై ఎమ్మెల్యే నర్సింగ్ స్టాఫ్ ను నిలదీశారు, పేద ప్రజల రోగులపై అలసత్వం వహించిన నిర్లక్ష్యం వహించిన ఉద్యోగాలు పోతాయని ఆయన అన్నారు. స్వయంగా ఎమ్మెల్యే మెడలో స్టెతస్కోప్ వేసుకొని పలువురికి వైద్య సేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే మురళీనాయక్ పలుమార్లు జిల్లా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేయడం వైద్యులు హెచ్చరించడం చూసిన స్థానికులు, ప్రజలు ఎమ్మెల్యే తీరుపై ప్రశంసిస్తున్నారు..

# పేదలకు అండగా నిలుస్తున్న జర్నలిస్టు శిరీష

**- మానవత్వానికి ప్రతి రోజు కొత్త కోణంలో పేదలకు అండ**

**- అమ్మలాంటి మానవత్వనికి మారుపేరుకు నిదర్శనం జర్నలిస్టు శిరీష**





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సమాజం ఈ రోజుల్లో చాలామంది తమ పనులతో బిజీగా ఉంటూ ఇతరుల కష్టాలను పట్టించుకోని పరిస్థితులు కనిపిస్తునా రోజుల్లో పేదలకు అండగా నిలుస్తున్న జర్నలిస్టు శిరీష. అయితే కొందరు మాత్రం మానవత్వాన్ని తమ జీవన విధానంగా మార్చుకుని సమాజంలో సేవాభావంతో ముందుకు సాగుతుంటారు. అలాంటి వారిలో జర్నలిస్టు శిరీష ఒకరని స్థానికులు, ఆమె సేవలు పొందిన పేద కుటుంబాలు చెబుతున్నాయి. పేదలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో చేయూతనిస్తూ, ఆపదలో ఉన్నవారికి ధైర్యం చెప్పే వ్యక్తిగా శిరీష పేరు తెచ్చుకున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అండగా నిలవడం, ఆడపిల్లల పెళ్లిళ్లకు సహాయం చేయడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందేలా ప్రయత్నించడం వంటి కార్యక్రమాల్లో శిరీష చురుకుగా వ్యవహరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా "అమ్మ" అని పిలిస్తే స్పందించే స్వభావం కలిగిన వ్యక్తిగా ఆమెను పలువురు అభివర్ణిస్తున్నారు. ఒక పేద కుటుంబంలో ఆడపిల్ల పెళ్లి అనేది చాలా సందర్భాల్లో పెద్ద సవాలుగా మారుతుంది. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ఒత్తిళ్లు, అవసరమైన ఖర్చులు కుటుంబాలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తాయి. ఇలాంటి సందర్భాల్లో కొందరు చేయూతనివ్వడానికి ముందుకు రావడం అరుదు. అయితే అలాంటి కుటుంబాల పరిస్థితిని తెలుసుకుని సాధ్యమైన మేరకు సహాయం చేయడానికి శిరీష ముందుకు వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొందరికి ఆర్థికంగా, మరికొందరికి అవసరమైన వస్తువుల రూపంలో, ఇంకొందరికి సాయం అందేలా సమన్వయం చేస్తూ మానవీయతను చాటుతున్నారని అంటున్నారు. పేదల సమస్యలను విని స్పందించడం మాత్రమే కాకుండా, వాటికి పరిష్కారం చూపే దిశగా ప్రయత్నించడం ఆమె ప్రత్యేకతగా చెబుతున్నారు. ఎవరికైనా ఆసుపత్రిలో చికిత్స అవసరమైతే వైద్యులతో మాట్లాడటం, అవసరమైన చోట అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సహాయం అందేలా చేయడం వంటి కార్యక్రమాల్లో కూడా ఆమె ముందుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. సేవ అనే పదం చాలామంది నోట వినిపించినా, దాన్ని ఆచరణలో చూపించేవారు కొద్దిమందే ఉంటారు. జర్నలిస్టు వృత్తిలో ఉండి ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయడం ఆమె పని తీరు అని చెప్పేవారున్నారు. బాధలో ఉన్నవారిని ఓదార్చడం, నిరాశలో ఉన్నవారికి ధైర్యం చెప్పడం, వారి పరిస్థితిని అర్థం చేసుకుని సహాయం అందించేందుకు కృషి చేయడం ఆమె మానవీయ కోణాన్ని ప్రతిబింబిస్తోందని అంటున్నారు. పేదల ఇళ్లలోకి వెళ్లి వారి కష్టాలు తెలుసుకోవడం, అనాథలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి అవసరమైన సహాయంపై దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు కూడా ఆమె సేవల్లో భాగమయ్యాయని సమాచారం. అవసరమైన సమయంలో చేయూతనివ్వడం ద్వారా చాలామంది జీవితాల్లో ఆశాకిరణంగా నిలిచారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. "అమ్మ" అంటూ పిలిస్తే పలికే స్వభావం కలిగిన శిరీష ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవాభావంతో ముందుకు సాగుతున్నారని ఆమెను దగ్గరగా చూసినవారు చెబుతున్నారు. చాలామంది సహాయం చేసిన తర్వాత గుర్తింపు కోరుతుంటే, శిరీష మాత్రం నిశ్శబ్దంగా సేవ చేస్తూ మానవత్వాన్ని నిలబెడుతున్నారని అంటున్నారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రభుత్వాల కంటే ముందు మనుషుల్లో మానవత్వం పెరగాలని పలువురు చెబుతుంటారు. అలాంటి సమయంలో పేదలకు అండగా నిలుస్తూ, వారి బాధలను తనవిగా భావిస్తూ, ఆడపిల్లల పెళ్లిళ్లకు చేయూతనిస్తూ, కష్టాల్లో ఉన్నవారికి భరోసా ఇస్తూ జర్నలిస్టు శిరీష చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇటువంటి కథనాల్లో ఒక విషయం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత సేవా కార్యక్రమాల గురించి రాస్తున్నప్పుడు వాస్తవ ఉదాహరణలు, సహాయం పొందిన వారి అభిప్రాయాలు, జరిగిన సంఘటనల వివరాలు జోడిస్తే కథనం మరింత బలంగా, విశ్వసనీయంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# బక్రీద్ సందర్భంగా వేములవాడలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**- ఈద్గా వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై కఠిన చర్యలు తప్పవు**

**- వేములవాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ**





వేములవాడ (ప్రశ్న న్యూస్) బక్రీద్ పండుగను పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో పోలీసులు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మంగళవారం వేములవాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణ పరిధిలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో ఉన్న ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఎస్పీ ప్రత్యక్షంగా తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. బక్రీద్ పండుగను ప్రజలు పరస్పర సహకారంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఈద్గాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చెక్‌పోస్టుల ద్వారా 24 గంటలపాటు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఎస్పీ సూచించారు. వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతి, సామరస్యాల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, రౌడీషీటర్ల పర్యవేక్షణ తదితర అంశాలను సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు. ఈ పర్యటనలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన జోనల్ కమిషనర్



మేడ్చల్(ప్రశ్న న్యూస్) మేడ్చల్ తో పట్టు పూడూరులో శిథిలావస్థకు గురైన రోడ్లను కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ లలిత్ కుమార్ పరిశీలించారు. జోనల్ కమిషనర్ లలిత్ కుమార్ తో పాటు మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ సుధాంష్ మేడ్చల్ లో శిథిలావస్థకు గురైన రోడ్లను పరిశీలించారు. మేడ్చల్ తుమ్మ చెరువు నుండి ప్రధాన రహదారి వరకు శిథిలావస్థకు గురైన రోడ్డును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ రైతు దీక్ష

### గజ్వేల్ మార్కెట్ యార్డ్‌లో వంటావార్పు

### నిర్వహించిన : వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) గజ్వేల్ మార్కెట్ యార్డు వడ్ల కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కొనుగోలు చేయాలని వేడుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 30 శాతం వడ్లను కూడా కొనుగోలు చేయలేదని, ఇంకా 70 శాతం వరి ధాన్యం ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉందన్నారు.
45 డిగ్రీల ఎండలో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా 120కు పైగా కొనుగోలు కేంద్రాల్లో భారీగా ధాన్యం నిల్వ ఉందని, తడిసిన ధాన్యంతో సహా చివరి గింజ వరకు వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు తరలించాలని డిమాండ్ చేశారు.రైతులకు గన్ని బ్యాగులు, లారీలు అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. లేకపోతే వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు వెన్నెముకలా నిలిచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.దీక్ష అనంతరం తడిసిన ధాన్యంతో పాటు ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ గజ్వేల్ ఆర్డీవోకు రైతుల తరపున వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మందసలో అట్టహాసంగా 'మహానాడు.

### యన్ టి ఆర్ ఆశయాలను కొనసాగిద్దాం

### - సమన్వయకర్త వెంకన్న చౌదరి



మందస(ప్రశ్న న్యూస్ )పలాస నియోజకవర్గం మందస మండలం పరిధిలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహానాడు' కార్యక్రమం అత్యంత ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగింది. మండలం వ్యాప్తంగా ఉన్న మూడు క్లస్టర్లను కలుపుకుంటూ, మూడు ప్రత్యేక మండపాలలో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేసి పర్యటించారు.

### ఘన నివాళులు - ఉత్తేజపరిచే నినాదాలు.

కార్యక్రమంలో భాగంగా వెంకన్న చౌదరి స్వర్గీయ నందమూరి తారకరామారావు పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభలో ఉన్న నాయకులు, కార్యకర్తలు "జై యన్ టి ఆర్ జోహార్ యన్ టి ఆర్ అంటూ చేసిన నినాదాలతో మందస టౌన్ మార్మోగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన యన్ టి ఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## "8 పే కమిషన్ తో రైల్వే ఉద్యోగుల సమస్యలు పట్టాలెక్కేనా.?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో రవాణా సౌకర్యాలల్లో అత్యధికంగా ఉపయోగించుకునే ప్రజా రవాణాల్లో కీలకమైనది రైల్వే ప్రయాణం.అలాగే ప్రయాణికులు "రైల్వే ప్రయాణం" ద్వారా సగటున రోజుకు కోట్లల్లో ప్రయాణికులు ప్రయాణించేది కేవలం రైల్వే ద్వారా మాత్రమే.అలాంటి శాఖలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు"32"లక్షల మంది.కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రైల్వే ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలతో పాటు వారి అభ్యున్నతికి గతంలో ఏడవ వేతన సంఘం ముందు పలు విజ్ఞప్తిలు ఉద్యోగ సంఘ్ నాయకులు పెట్టినా కూడా పెద్దగా ఒరిగిందేమీ లేదని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు.గత మాసం అక్టోబర్,మే 18 ,19న జరిగినఎనిమిదవ వేతన సంఘం సహకారాన్ని, తోడ్పాటును అందించాలని సికింద్రాబాద్ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎనిమిదవ వేతన సంఘానికి పలు విజ్ఞప్తులు చేశారు. ఇటీవల 8వ వేతన సంఘం హైదరాబాద్ నగరానికి వచ్చిన నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు,వాస్తవ పరిస్థితులను వివరించినట్లు ఎస్సీఆర్ఈఎస్ జాయింట్ జనరల్ సెక్రటరీ ఎం.భరణి భాను ప్రసాద్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస వేతనాన్ని పెంచి అమలయ్యే విధంగా చూడాలని ఎనిమిదవ వేతన సంఘానికి తమ విజ్ఞప్తులను తెలియజేస్తూ వినతి పత్రాన్ని కూడా అందజేసినట్లు సికింద్రాబాద్ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. భారతీయ రైల్వే లో పనిచేస్తున్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు, వేతన విధానంలో మార్పులు, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు.ఎస్సీఆర్ఈఎస్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ టి.డి.సత్యవతి ప్రత్యేకంగా మహిళా ఉద్యోగులు వివిధ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారికి వివిధ రకాల రుగ్మతలకు గురైతున్నారు.అలాగే లోకో పైలట్లు రైల్ నడిపేటప్పుడు క్యాబిన్లో "45, నుంచి 55"వరకు డిగ్రీల ఉష్ణోగ్రతలో విధులు నిర్వహిస్తున్న మహిళా కోపైలెట్లు వారి జీవితంలో వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో పాటు గర్భం దాల్చలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి. దేశంలో మహిళా ఉద్యోగులు రైల్వేలో సుమారు ఎనిమిది వేల మంది ఉన్నారని సత్యవతి పేర్కొన్నారు.మరో విషయం ఏమిటంటే ట్రాక్ మెన్ లు క్లిష్ట పరిస్థితులలో విధులు నిర్వహిస్తున్నారు. సగటున రోజుకు ట్రైక్ పై "136"సార్లు వంగి లేవడంతో రకరకాల రుగ్మతలతో బాధపడుతున్నారు. వాస్తవ పరిస్థితులను వేతన సంఘం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతిపాదిత వేతన సవరణల వల్ల ఏర్పడే ఆర్థిక అదనపు భారాన్ని భరించే సామర్థ్యం భారత ప్రభుత్వానికి పూర్తిగా ఉందని అయినప్పటికీ రైల్వే ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంబంధిత అనిశ్చితి ఉన్నప్పటికీ విస్తృత విద్యుదీకరణ కారణంగా భారతీయ రైల్వేలు చెమురుపై ఆధారపడకపోవడం దేశ ఆర్థిక వ్యవస్థకు రక్షణ కవచంగా నిలుస్తుందని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న రెండున్నర లక్షల కోట్ల రూపాయల ఆస్తుల విలువకు సంబంధించి రైల్వే ఉద్యోగులకు కావలసిన ప్రత్యేకమైన భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశం ఉందని సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఎనిమిదో వేతన సంఘం సైతం తమ విజ్ఞప్తులను పరిష్కరించని పక్షంలో రైల్వే ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు, ధర్నాలు చేసి న్యాయమైన హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ విజ్ఞప్తులను పెడచెవిన పెడితే సమ్మెకు సైతం సిద్ధమవుతామని హెచ్చరించారు.

## జల జీవన్ మిషన్ తాగునీటి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన: కలెక్టర్ డీకే బాలాజీ



పామర్రు (ప్రశ్న న్యూస్)కలెక్టర్ డీకే బాలాజి బుధవారం పామర్రు నియోజకవర్గ పరిధిలోని మొవ్వ మండలం నిడుమోలు, పామర్రు మండలం జుజ్జువరం, పసుమర్రు గ్రామాలు, అలాగే పెదపారుపూడి మండలం ఎలమర్రు గ్రామాలలో పర్యటించి జల జీవన్ మిషన్ పథకం కింద అమలవుతున్న తాగునీటి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామాల్లో కొనసాగుతున్న తాగునీటి సరఫరా పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్‌కు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్), ఇంజినీరింగ్ అధికారులు ప్రాజెక్టులకు సంబంధించిన పూర్తి వివరాలను వివరించారు. గ్రామాల్లో ప్రస్తుతం ఎన్ని ట్యాపుల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతోంది, నీటి వనరులు (సోర్సులు), చేపడుతున్న నిర్మాణ పనులు, డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ల ద్వారా ప్రజలకు ఏ విధంగా తాగునీరు అందిస్తున్నారనే అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీఈ సోమశేఖర్, ఏఈలు శివరామకృష్ణ ప్రసాద్, హేమా స్రవంతి, షహనాజ్, డీఈ వి సత్యనారాయణ తదితర అధికారులు ఉన్నారు.

## టీడీపీ లో 33 శాతం సీట్లు మహిళలకే ప్రకటించిన: నారా లోకేష్

### ధన్యవాదాలు తెలిపిన: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీలో మహిళలకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారని, రాజకీయ రంగంలో మహిళలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మహానాడులో ఆ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాజకీయాల్లో మహిళలు అనే అంశంపై మాట్లాడుతూ పార్లమెంట్లో ఇటీవల మహిళా బిల్లు వీగిపోయినప్పటికీ టిడిపి మాత్రం మహిళలకు 33% రాజకీయాల్లో చోటు కల్పిస్తుందని ప్రకటించారు. దీంతో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆది నుంచి రాజకీయరంగంలో మహిళలకు ఎనలేని ప్రోత్సాహం అందిస్తున్నారని, ఓ మహిళను శాసనసభాపతిగా ఎన్నుకున్న ఘనత టిడిపిదని గుర్తు చేశారు టిడిపి ఆవిర్భావం నుంచి నేటి వరకు అదే ఒరవడిని కొనసాగిస్తూ మహిళల్లో రాజకీయ చైతన్యాన్ని రగులుస్తున్నారని కొనియాడారు, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా మహిళలకు పెద్దపీట వేశారని మంత్రులుగా మహిళలు పనిచేస్తుండడం ఇందుకు నిదర్శనం అన్నారు. మరోవైపు పార్టీ కమిటీల్లో కూడా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని కితాబునిచ్చారు

## మహానాడుకు విశేష స్పందన -నూతనోత్సాహంలో తమ్ముళ్లు

### సిటీ నియోజకవర్గంలో పండుగలా మహానాడు



నెల్లూరు (ప్రశ్న న్యూస్) చరిత్రలో నిలిచిపోయేలా నెల్లూరులో మహానాడు నిర్వహించాలని భావించామని,పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ఇంధన పొదుపులో భాగంగా భారత ప్రధాని మోదీ పిలుపుతో టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరులో నిర్వహించాల్సిన మహానాడును రద్దు చేశారని రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.వర్చువల్ మహానాడు నిర్వహించాలని అసాధారణ నిర్ణయం తీసుకొన్నారన్నారు.రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్లలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడుకు విశేష స్పందన వచ్చిందన్నారు.పార్టీ అధిష్ఠానం ఆదేశంతో నెల్లూరు సిటీ లోని 14 క్లస్టర్లలో వర్చువల్ మహానాడును పండుగలా నిర్వహించారు.53 వ డివిజన్ లో నిర్వహించిన మహానాడులో మంత్రి నారాయణ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పార్టీ అబ్జర్వర్ గురవారెడ్డి,నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఆవిష్కరించారు.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.జ్యోతిప్రజ్వలన చేసి మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు.జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ,ఇతర అగ్రనేతల ఉపన్యాసాలను శ్రద్ధగా ఆలకించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్ ఇంతియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు ,మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేతారెడ్డి,నగరపార్టీ అధ్యక్షులు మామిడాల మధు,డివిజన్ కార్పొరేటర్లు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్‌లో ఆటో డ్రైవర్ హత్య కేసు ఛేదన రశ్మి పెరుమాళ్ పర్యవేక్షణలో నిందితుల అరెస్ట్



గజ్వేల్ (ప్రశ్న న్యూస్) సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామానికి చెందిన పోలోజి శ్యాం చారి (34) హత్య కేసును పోలీసులు ఛేదించారు. శ్యాం చారికి ఇదివరకే వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ, అదే గ్రామానికి చెందిన మేఘనతో గత కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం తెలిసిన మేఘన కుటుంబ సభ్యులు, ఇరువురు కుటుంబ పెద్దల సమక్షంలో అల్వాల గ్రామంలో పంచాయితీ నిర్వహించి విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే శ్యాం వల్ల మేఘన జీవితం నాశనమైందని భావించిన కుటుంబ సభ్యులు ప్రతీకారం తీర్చుకోవాలని యత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. తేదీ 26-05-2026 మధ్యాహ్నం రాంసాగర్ గ్రామంలోని గాంధీ విగ్రహం వద్ద ఉన్న శ్యాంపై మేఘన కుటుంబ సభ్యులు మరియు వారి అనుచరులు గుంపుగా దాడి చేసి, చేతులు కట్టి కర్రలతో తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. అనంతరం డ్రిప్ పైప్‌తో లాగుతూ గ్రామంలోకి తీసుకెళ్లి మరింత దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో శ్యాంకు తలకు మరియు శరీరంపై తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న రాయపోల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన శ్యాంను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఎస్ కె. లతీఫ్, మానస ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## మోహినీ రూపంలో మురిపించిన శ్రీ గోవిందరాజస్వామి

### సమ్మోహన అవతారంలో భక్తులకు అభయప్రదానం చేసిన గోవిందుడు



తిరుపతి(ప్రశ్న న్యూస్) శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు పల్లకిపై మోహినీ అవతారంలో విహరించి భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకీ ఉత్సవం భక్తి పారవశ్యంతో సాగింది. గోవింద నామస్మరణలతో మారుమోగిన మాడవీధుల్లో భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకున్నారు. అమృతాన్ని ప్రసాదించిన మోహినీ అవతారం సురులను రక్షించి ధర్మాన్ని స్థాపించిన శ్రీహరి మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో అత్యంత రమణీయంగా వర్ణించబడింది. అమృతం కోసం సురాసురులు క్షీరసాగర మథనం చేయగా, అమృత విభజనలో కలహం చెలరేగింది. అప్పుడు శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో అవతరించి అసురులను సమ్మోహితులను చేసి దేవతలకు అమృతాన్ని అందించాడు. ధర్మరక్షణ కోసం దివ్య మాయారూపంలో అవతరించిన శ్రీహరి, ఈ మోహినీ అవతారంతో భక్తులకు లోకక్షేమ సందేశాన్ని అందించారు.స్నపన తిరుమంజనంలో ఆధ్యాత్మిక వైభవంఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేసి విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 'కాటాలన్' జర్నీ నాకెంతో ప్రత్యేకం



"'పుష్ప' తర్వాత అన్ని భాషల నుంచీ అవకాశాలు వస్తున్నాయి. ఈ సినిమాలో నా పాత్ర పేరు 'మారి'. కథలో కీలకంగా ఉంటుంది. చాలా సంతృప్తినిచ్చిన పాత్ర. ఇప్పటివరకూ ఇలాంటి వైరైటీ పాత్రను నేను చేయలేదు. ఈ కథ విన్నప్పుడు చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. ఇందులో ఒక పాట కూడా చేశాను. 'కాటాలన్' జర్నీ నాకెంతో ప్రత్యేకం' అని నటుడు సునీల్ అన్నారు. ఆంటోని వర్గీస్ ప్రధాన పాత్ర పోషించిన యాక్షన్ థ్రిల్లర్ 'కాటాలన్'.పాల్ జార్జ్ ఈ చిత్రానికి దర్శకుడు. క్యూబ్స్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై షరీఫ్ ముహమ్మద్ నిర్మించిన ఈ చిత్రం పానిండియా స్థాయిలో ఈ నెల 28న విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సునీల్ మాట్లాడారు. ఇంకా ఆజాద్, నటులు కబీర్ దుహాన్, హరీశ్‌శంకర్ కూడా మాట్లాడారు. దుషార విజయన్, పార్థ్ తివారీ, జగదీష్, సిద్ధిక్, ఈ సినిమాలో ఇతర పాత్రధారులు.

## ఏ ప్రాంతానికి వెళ్లినా స్థానిక భాషలో

# మాట్లాడటానికే ప్రయత్నిస్తా: శ్రీలీల

టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ శ్రీలీల ఇండస్ట్రీలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే తన అద్భుతమైన డాన్స్, చలాకీతనంతో యువతలో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినప్పటికీ, ఈ అమ్మడికి టాలీవుడ్‌తో పాటు ఇతర పరిశ్రమల్లోనూ వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ 'ఐ-55' ప్రాజెక్ట్‌తో పాటు, బాలీవుడ్‌లో కార్తీక్ ఆర్యన్ సరసన 'ఆషికీ-3' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. భాషా భేదాలు లేకుండా ఇండియన్ సినిమాలో దూసుకుపోతున్న శ్రీలీల... తాజాగా భాష, సంస్కృతిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయడంపై ఆమె మాట్లాడుతూ.. "నేను ప్రతి భాషను ఎంతో గౌరవిస్తాను. ప్రస్తుతం నాలుగు, ఐదు భాషల్లో ప్రాజెక్టులు చేస్తున్నాను.

నేను ఏ కొత్త ప్రాంతానికి వెళ్లినా, స్టేజ్ పైన ఉన్నంతసేపూ అక్కడి స్థానిక భాషలోనే మాట్లాడటానికి ప్రయత్నిస్తాను. ఆ ప్రాంత ప్రజలకు, వారి సంస్కృతికి నేను ఇచ్చే కనీస గౌరవం అది" అని స్పష్టం చేసింది. పబ్లిక్ ఈవెంట్స్‌లో స్థానిక భాషలో మాట్లాడటం వల్ల ప్రేక్షకులకు, సెలబ్రిటీలకు మధ్య ఉన్న దూరం తగ్గి, ఒక మంచి అనుబంధం ఏర్పడుతుందని శ్రీలీల అభిప్రాయపడింది. ఇది కేవలం సినిమా పబ్లిసిటీ కోసం చేసే పని కాదని, మనకు గుర్తింపునిచ్చిన ఆయా ప్రాంతాల ఐడెంటిటీని గౌరవించడమేనని తెలిపింది.



# థ్రిల్‌కి గురిచేసే త్రికాల



**సనాతన ధర్మంలో దాగివున్న రహస్యాల ఆధారంగా రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ 'త్రికాల'. శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రధారి. మణి తెల్లగూటి దర్శకుడు. రాధిక, శ్రీనివాస్ నిర్మాతలు. ఈ నెల 28న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయని, అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమా రూపొందిందని, సంస్కృతి, ఆధ్యాత్మికత, థ్రిల్ అంశాల కలబోత ఈ సినిమా అని మేకర్స్ చెబుతున్నారు. మాస్టర్ మహేంద్రన్, అజయ్, ఆమని, సాహితి అవంచ, ప్రభాకర్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పవన్ చెన్న, సంగీతం: హర్షవర్దన్ రామేశ్వర్, సమర్పణ: చాగంటి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పీ.**

# నిను వదిలి నేనెటూ కదలనే..



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీగౌరి ప్రియ జంటగా నటిస్తున్న యువతరం ప్రేమకథ 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకుడు. 'బేబీ' దర్శకుడు సాయిరాజేశ్ కథ అందించి, ఎస్‌కేఎన్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు మణిశర్మ సంగీత దర్శకత్వం వహిస్తున్న విషయం విదితమే. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి రెండో పాటను హైదరాబాద్‌లో మేకర్స్ విడుదల చేశారు.'వదలనే.. నిను వదలనే.. నిను వదలనే.. నిను వదిలి నేనెటూ కదలనే..' అంటూ సాగే అనంతశ్రీరామ్ రాసిన ఈ పాటను అగ్ర సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆయనతోపాటు సంగీత దర్శకులు మాధవపెద్ది సురేశ్, కల్యాణి మాలిక్, అనూప్ రూబెన్స్, హరి గౌర, మార్క్ కె.రాబిన్, సింజిత్ యెర్రమల్లి, చేతన్ భరద్వాజ్, స్వీకర్ అగస్త్తీ, సురేష్ బొబ్బిలి, వివేక్‌సాగర్, శ్రీచరణ్ పాకాల ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి విషెస్ చెప్పారు. 'మణిశర్మ ఈ సినిమాకు అద్భుతమైన ఏడు మెలొడీ సాంగ్స్ ఇచ్చారు.హార్ట్ బ్రేకింగ్ సిట్యువేషన్‌లో ఈ పాట వస్తుంది. డైరెక్టర్ రవి నంబూరి డిఫరెంట్ అప్రోచ్‌తో పాటను చిత్రీకరించారు. కిరణ్ అబ్బవరం అద్భుతంగా నటించారు. గౌరిప్రియ అయితే ప్రాణం పెట్టింది' అని నిర్మాత సాయిరాజేశ్ తెలిపారు. ఈ పాట సిట్యువేషన్‌ని దర్శకుడు చెబుతుంటే కళ్లు చమర్చాయని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. ఇంకా శ్రీగౌరీ ప్రియ, సహ నిర్మాత ధీరజ్ మొగిలినేని కూడా మాట్లాడారు.

# పెద్దిగా చరణ్ విశ్వరూపం చూస్తారు



' 'పెద్ది' 40ఏండ్ల క్రితం విజయనగరంలో జరిగే కథ. అప్పటి విజయనగరాన్ని చూపించాలి. అదంతా ఒక ఇమేజినేషన్. రిఫరెన్స్ కోసం కొన్ని ఇమేజస్ తీసుకొని పకడ్బందీగా వర్క్ చేశాం. క్లాక్ టవర్, వీధులు, షుగర్ ఫ్యాక్టరీ.. ఇలా ప్రతి అంశాన్నీ పరిశీలనాత్మకంగా నిర్మిస్తూ వెళ్లాం. కొండ ప్రాంతాలు, అక్కడి ప్రజలు, వార్‌స్టైల్.. ఇలా ప్రతీది ఆర్గానిక్‌గా డిజైన్ చేశాం. 40ఏండ్ల నాటి వాతావరణాన్ని ఆవిష్కరించడం కోసం ఓ సరికొత్త టింట్‌ని ట్రై చేశాం. రియలిస్టిక్ ఫీల్ ఉన్న విజువల్స్ 'పెద్ది'లో కనిపిస్తాయి' అని ప్రముఖ ఛాయాగ్రహకుడు ఆర్.రత్నవేల్ అన్నారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా రానున్న పానిండియా చిత్రం 'పెద్ది'కి ఆయన ఛాయాగ్రహణం అందించారు. జూన్ 4న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా 'పెద్ది' విశేషాలను మంగళవారం విలేకరులతో రత్నవేల్ పంచుకున్నారు. 'ఎడిటింగ్ సెషన్ తర్వాత, రామ్‌చరణ్‌కీ, నాకూ నేషనల్ అవార్డ్స్ వస్తాయని డైరెక్టర్ బుచ్చిబాబు అన్నారు.చాలా ఆనందం అనిపించింది. బుచ్చిబాబు సినిమాను అద్భుతంగా తెరపైకి తెచ్చాడు. సినిమాలో వచ్చే సెకండ్ క్రికెట్ మ్యాచ్ కథలో కీలకం. ఆ ఎపిసోడ్ చేయడం కాంప్లికేటెడ్‌గా అనిపించింది. అది కేవలం మ్యాచ్ మాత్రమే కాదు. కథకు మలుపు. ఆ మ్యాచ్‌ని రాత్రిపూట షూట్ చేయమని బుచ్చిబాబుకి సూచించాను. 80ల్లో ఫ్లడ్‌లైట్ మ్యాచ్‌లు జరిగేవి. ఆ ఫీల్ కోసం నైట్ షూట్ పెట్టించా. నిజంగా అద్భుతంగా వచ్చింది. తెరపై చూస్తున్నప్పుడు అది క్రికెట్ మ్యాచ్‌లా అనిపించదు. రెండు జట్ల మధ్య యుద్ధంలా అనిపిస్తుంది' అని తెలిపారు రత్నవేల్. ఇంకా చెబుతూ 'ఇక కుస్తీపోటీల కోసం రామ్‌చరణ్ నిజంగా పహిల్వాన్‌లా మారారు. ట్రైలర్‌లో చూస్తే ఆయన ప్రతి మజిల్ కూడా డీటైల్‌గా కనిపిస్తుంది. హనుమంతుడి రిఫరెన్స్‌తో వచ్చే ఒక సీక్వెన్స్ ఉంది. ఆ సీక్వెన్స్ కోసం ప్రత్యేకమైన లైటింగ్ డిజైన్ చేశాను. దాంతో రామ్‌చరణ్‌లో ఆడియన్స్ హనుమంతుడ్ని చూస్తారు. థియేటర్లలో ఆ సీన్ వచ్చినప్పుడు గూజ్‌బంప్స్ ఖాయం. ఇక చివరి 30 నిమిషాలైతే ప్రేక్షకుల్ని కదిలిస్తుంది. మొత్తంగా ఇందులో రామ్‌చరణ్ విశ్వరూపం చూస్తారు' అని రత్నవేల్ అన్నారు.

# నాని కెరీర్‌లోనే 'ఆయా షేర్' రికార్డ్



'ది ప్యారడైజ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు అగ్ర హీరో నాని. 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 21న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా విడుదలైన ఈ సినిమాలోని తొలి పాట 'ఆయా షేర్' నేటికీ సంచలనాలు సృష్టిస్తూనే ఉన్నదని మేకర్స్ తెలిపారు.తాజాగా ఈ పాట కేవలం తెలుగు వెర్షన్‌లోనే 150 మిలియన్ వ్యూస్, 1.6 మిలియన్ లైక్స్ సాధించి, నాని కెరీర్‌లోనే అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన పాటగా నిలిచిందని, సోషల్ మీడియానూ, పబ్లిక్‌ని ఈ పాట షేక్ చేస్తున్నదని మేకర్స్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పాటలో శ్రీకాంత్ ఓదెల సృష్టించిన రఫ్ అండ్ రస్టిక్ ప్రపంచం, నాని పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డాన్స్ మూమెంట్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయని, అనిరుధ్ ఎనర్జిటిక్ బీట్ పాటను మరో స్థాయికి తీసుకెళ్లగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం, జంగిరెడ్డి, అర్జున్ చాందీ గానం ఈ పాటకు ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయని మేకర్స్ అంటున్నారు.

## అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**రైతులు అధైర్య పడొద్దు.పుకార్లు నమ్మొద్దు**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు పూకార్లను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం నర్సాపూర్ మండలం తుల్జారంపేట్ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ రామకృష్ణ తాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. నిన్న పడిన అకాల వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 400 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని రిపోర్ట్ ఉందని, వరి ధాన్యం కింది భాగం నడిపోయిందని దాని ఆరబెట్టి తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.మధ్యానం సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 250 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లు కు తరలించామన్నారు.మిగతా తడిసిన ధాన్యాన్ని ఈరోజు సాయంత్రం కల్లా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామన్నారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిన రైతులు అధైర్య పడద్దని ప్రభుత్వ శాఖలన్నీ ధాన్యం కొనుగోలుపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉన్నాయి అన్నారు.రైతులు ఎవరు పుకార్లను నమ్మి మధ్యవర్తులను ఆశ్రయించద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## బక్రీద్ బందోబస్త్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**స్పందనలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు**

**అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బందోబస్త్ విధులకు హాజరైన పోలీసు సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన డ్యూటీ పాయింట్లలో సమయానికి హాజరై అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. డయల్-100 వాహనాలు అత్యవసర ఘటనలకు వేగంగా స్పందించాలని పేర్కొన్నారు. స్పందనలో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పికెట్ విధుల్లో ఉన్న సిబ్బంది అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, సమయానికి నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలని తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు సందీప్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రేణుక రెడ్డి, కృష్ణమూర్తి, మహేష్, రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో పల్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

**చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా కల్పించిన**

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ నియోజకవర్గంలో పలు మరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరు ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నా ఏకైక ప్రభుత్వం తమదన్నారు. ధాన్యం కొనుగోలు వేగమతం చేయాలని సంబంధిత ఉన్నత అధికారులకు సూచించారు. పల్లు రైస్ మిల్స్ సందర్శించి గోదాములు లోడింగ్ అండ్ లోడింగ్ పరిస్థితులను పరిశీలించారు. ఈ సారి తొందరగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వరి కోతులు ఆలస్యంగా రావడం, లేబర్ సమస్య, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి వల్ల కొంచం ఆలస్యం అయిందన్నారు. ధాన్యం కొనుగోలు అలసత్వం వ్యవహరించిన అధికారులు ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.గతంలో కంటే ఈ సారి పంట దిగుబడి ఎక్కువ వచ్చిందన్నారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు కావాలని ధర్నాలు చేస్తున్నారు, పార్టీలో అతీతంగా రైతులకు భరోసా కల్పించకుండా ఆందోళన చేసేల రెచ్చగొడుతున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొనారు.

# గోవిందరాజస్వామి వారికి శ్రీవారి అమూల్య నగల కానుక

**గరుడసేవ రోజున అన్నగారికి శ్రీనివాసుడి భక్తి సమర్పణ**

**రూ.71 లక్షల విలువైన దివ్యాభరణాలు గోవిందుడికి కానుక**






తిరుపతి(ప్రశ్న న్యూస్) శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించనున్న గరుడసేవ మహోత్సవం అపూర్వ ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకోనుంది. ఈ సందర్భంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి తరపున తన అన్నగారైన శ్రీ గోవిందరాజస్వామివారికి సుమారు రూ.71 లక్షల విలువైన నాలుగు దివ్య ఆభరణాలను టిటిడి భక్తి పూర్వకంగా సమర్పించింది.ఈ దివ్య కానుకల్లో సాధారణ రాళ్లు కలిగిన బంగారు గుండు పతకం, ఒక జత సాధారణ రాళ్లు గల బంగారు పతకాలు, బంగారు కాసుల మాల ఉన్నాయి. ఈ అమూల్య ఆభరణాలతో అలంకరింపబడిన శ్రీ గోవిందరాజస్వామివారు గరుడవాహనంపై భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. స్థానిక శ్రీ ఎదురు ఆంజనేయస్వామి ఆలయం నుండి శ్రీవారి ఆభరణాలను తిరుమల ఆలయ డిప్యూటీ ఈవో ఎం. లోకనాథం ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య ఘనంగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అంతకుముందు తిరుమల నుండి అలిపిరి, కోమలమ్మ సత్రం మీదుగా బంగారు నగలు ఊరేగింపుగా శ్రీ ఎదురు ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అధికారులకు అప్పగించారు. ఇదే సందర్భంగా స్వామివారికి నూతన వస్త్రాలు, తిరువడిని కూడా శోభాయాత్రగా ఆలయానికి తీసుకువచ్చారు. ఏనుగులు, గుర్రాలు, రంగురంగుల నృత్య బృందాలు, కోలాట కళాకారుల ప్రదర్శనలు గరుడసేవ వైభవాన్ని మరింత ఇనుమడింపజేశాయి. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, తిరుమల ఆలయ బొక్కసం సూపరింటెండెంట్ వి.ఆర్.గురురాజస్వామి, ఏవీఎవోలు శ్రీనివాసరావు, రాజశేఖర్, ఎం.ఎస్.కృష్ణన్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# స్టెరాయిడ్ వాడకాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ పట్టణంలోనే ఆధునిక వైద్య సేవలను అందుబాటులోనికి తెచ్చిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాదు నగరానికి చెందిన 44 ఏళ్ల ఉమేష్ సింగ్ గత కొన్ని సంవత్సరములుగా నడవడం, కూర్చోవడం, సాధారణ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగిన తీవ్రమైన నడుము తుంటి భాగానికి చెందిన జాయింట్ల నొప్పులు తీవ్రమైనట్లు కుటుంభ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రోగిని కుటుంభ సభ్యులు మేడ్చల్ పట్టణంలోని మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ లోని వైద్యులను సంప్రదించారు. రోగిన పరిశీలించిన హాస్పిటల్ కు చెందిన ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్ మెంట్ వైద్య నిపుణులు డా. కార్తిక్ పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య పరీక్షలతో పాటూ నిర్వహించి స్కానింగ్ లో తుంటి భాగానికి చెందిన రెండు హిప్ జాయింట్లలలో అవాస్కులర్ నెక్రోసిస్ అనగా రక్త ప్రసరణ తగ్గి ఎముక దెబ్బతినడం జరిగినట్లు నిర్ధారించారు. అనంతరం తుంటి భాగంలో దెబ్బ తిన్న రెండు హిప్ జాయింట్లలో పూర్తిగా దెబ్బ తిన్న ఎడమ హిప్ జాయింట్ భాగాన్ని తొలగించి ప్రత్యేకమైన ఇంప్లాంట్ ను వైద్య నిపుణులు అమర్చారు. ఇలా ఎడమ హిప్ టోటల్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సను అత్యాధునిక పద్ధతిలో నిర్వహించడంతో విజయవంతమైంది. ఆపరేషన్ అనంతరం రోగికి ఐసీయూ పర్యవేక్షణ, నొప్పి నియంత్రణ చికిత్స, ఫిజియోథెరపీ మరియు ప్రత్యేక పోషకాహార సంరక్షణ అందించారు. వైద్యుల పర్యవేక్షణలో రోగి ఆరోగ్యం రోజురోజుకూ మెరుగుపడగా, తిరిగి నడిచే స్థితికి చేరుకొని సాధారణ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యాన్ని అందించిన డా. యు కార్తిక్, ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణుడు, మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి సమయంలో రోగికి చికిత్స అందించే సమయంలో అధికంగా స్టెరాయిడ్స్ వాడినట్లు తెలిసినట్లు చెప్పారు. స్టెరాయిడ్స్ అధికంగా వాడడం కారణంగా ఈ ఇబ్బంది వచ్చినట్లు భావిస్తున్నామని వివరించారు. అందుకే స్టెరాయిడ్స్ వినియోగాన్ని తగిన జాగ్రత్తలతో అవసరమైన మోతాదులో మాత్రమే వాడాలని సూచించారు. ఇలాంటి ఇబ్బందులు ఏర్పడినపుడు తగిన రీతిలో మంచి వైద్య నిపుణులను సంప్రదించి సరైన వ్యాధి నిర్ధారణ పద్దతులను ఉపయోగిస్తే ఖచ్చితమైన ఫలితాలు వస్తాయని అన్నారు. ఇంతటి ఆధునిక చికిత్స ఇపుడు మేడ్చల్ లోని మెడినోవా హాస్పిటల్ లో అందుబాటులో ఉందని ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గత రెండు మూడు సంవత్సరములుగా పడుతున్న ఇబ్బందులకు మంచి చికిత్స అందించడం ద్వారా నయం చేసిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులకు రోగి మరియు వారి కుటుంభ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు. తీవ్రమైన నడుం నొప్పితో తాను పనులకు కూడా వెళ్లలేక సంపాదన పరంగా పడిన ఇబ్బందులు త్వరలో దూరమైతాయన్న సంతోషాన్ని రోగి మరియు వారి కుటుంభ సభ్యులు వ్యక్తం చేశారు.

# మహానాడును దిగ్విజయం చేయండి ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తెలుగు తమ్ముళ్ల పసుపు పండుగ మహానాడు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సర్వం సిద్ధమైంది మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనే ముందు ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని యుగపురుషుడు ఎన్టీఆర్ విగ్రహానికి, ఆ తర్వాత మన నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాను అనంతరం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో మన పసుపు జెండాను ఆవిష్కరించి మహానాడు ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించి, శ్రేణులతో కలిసి డిజిటల్ వేదికల వైపు బయల్దేరాం మన నియోజకవర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ పండుగలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడును విజయవంతం చేయాలని శ్రీకాళహస్తిలో టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న మహానాడును జయప్రదం చేయా లన్నారు. నియోజకవర్గంలోని అందరూ హాజరు కావాలి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మహానాడును విజయవంతం తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మరియు స్థానిక నాయకుల్లో ఎప్పుడూ ఒక కొత్త ఉత్సాహం వచ్చింది పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక పండుగ అయిన మహానాడును విజయవంతం చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్యాడర్ను సమాయత్తం చేయడం, అందరినీ సమన్వయపరుచుకుంటూ ముందుకు సాగడం నాయకత్వ బాధ్యతగా వారు భావిస్తారు శ్రీకాళహస్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి గురించి, ముఖ్యంగా ఆలయ ఆదాయాన్ని పెంచడం మరియు రాబోయే మూడేళ్లలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్పష్టమైన ప్రణాళికతో చేస్తాం. శ్రీకాళహస్తీశ్వర ఆలయ అభివృద్ధి దేవస్థానానికి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవడం ఆ నిధులను భక్తుల వసతులకు మరియు పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఉపయోగించే అవకాశం ఉంటుంది.పట్టణ ప్రాంతాల ఇప్పటివరకు శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో నియోజకవర్గ కేంద్రంగా జరగాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టారు రాబోయే 3 ఏళ్ల గ్రామీణ ప్రణాళిక వచ్చే రెండు, మూడేళ్లలో విలేజ్ (గ్రామీణ) స్థాయిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం చాలా గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ మరియు వ్యవసాయానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే నియోజకవర్గం అంతా సమంగా అభివృద్ధి చెందుతుంది.

# సీఎం సహాయనిధి

## చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**బాధిత కుటుంబానికి రూ.60 వేల ఆర్థిక సాయం**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి బాధితుడు వాకిటి సాయికుమార్కు అందజేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సాయికుమార్ చెక్కును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్, మేడ్చల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నేత అక్కిడి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మా మధ్య ఉన్నది ప్రజా సంక్షేమ సంకల్పం మాత్రమే

**రాజకీయ కాలుష్యం కాదు ట్రోలర్లకు కౌంటర్ : మంత్రి దుర్గేష్**



రాజమహేంద్రవరం (ప్రశ్న న్యూస్) డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన అత్యంత విజయవంతమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం రాజమహేంద్రవరంలోని హుకుంపేట కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం పర్యటనతో అధికార, స్థానిక యంత్రాంగం ఒక్కసారిగా అలెర్ట్ అవ్వడమే కాకుండా, అందరిలో ఒక సరికొత్త స్ఫూర్తి, జవాబుదారీతనం వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను ఎంత సమర్థవంతంగా నిర్వహించాలనే అంశంపై పూర్తి స్పష్టత, ఒక ఖచ్చితమైన రోడ్ మ్యాప్ సిద్ధమైందని, కాలుష్య రహితంగా పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# మాదాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు

- అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయలేని టౌన్ ప్లానింగ్ అధికారులు
- ప్లాట్ నెంబర్ 218లో అనుమతులు లేకుండానే భారీ నిర్మాణం
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం
- మామూళ్లు తీసుకొని మౌనం వహిస్తున్నారా.? అంటూ స్థానికుల ఆగ్రహం




శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్) సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మాదాపూర్ ప్రాంతం ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మాదాపూర్ సర్కిల్ పరిధిలోని ప్లాట్ నెంబర్ 218లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని కూర్చోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రోజురోజుకు నిర్మాణం వేగంగా సాగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీ సెటిల్‌మెంట్లు జరిగాయా.? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక అనుమతులు లేకుండానే యజమానులు బహిరంగంగా పనులు కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. పేద ప్రజలు చిన్నపాటి మార్పులు చేసినా వెంటనే నోటీసులు ఇచ్చే టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంత పెద్ద అక్రమ నిర్మాణం విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. ప్రస్తుతం మాదాపూర్ ప్రాంతంలో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో కొంతమంది అక్రమార్కులు అధికారుల సహకారంతో నిబంధనలను తుంగలో తొక్కి భారీ భవనాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది, అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి సెటిల్‌మెంట్లకే పరిమితమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### ఫిర్యాదులు చేసినా స్పందన లేదు..

టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి చూసి వెళ్లిపోతున్నారు కానీ పని మాత్రం ఆగడం లేదు. దీని వెనుక ఎవరి అండదండలు ఉన్నాయి.? ఏసీపీకి ఎంత స్థాయిలో లంచాలు అందాయి.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణం కారణంగా రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి పెరగడంతో పాటు భవిష్యత్తులో పార్కింగ్, డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మాదాపూర్ సర్కిల్ కార్యాలయంలో కొంతమంది అధికారుల పనితీరుపై ఇప్పటికే పలు విమర్శలు ఉన్నాయని, అక్రమ నిర్మాణాల విషయంలో బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. చిన్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటూ, పెద్ద నిర్మాణాల విషయంలో మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరించడం వెనుక లంచాలే కారణమా.? అసలు మర్మమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి ప్లాట్ నెంబర్ 218లో జరుగుతున్న నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతుల వివరాలను బహిర్గతం చేసి, అక్రమమైతే వెంటనే పనులు నిలిపివేసి, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే మాదాపూర్ మొత్తం అక్రమ నిర్మాణాల కేంద్రమైపోయే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ఉప్పల్ సర్కిల్‌లో ఉప కమిషనర్ లేడా.?

## - ఇన్చార్జి ఉప కమిషనర్ సమస్యలను పట్టించుకోరా.?

- ఉప్పల్ సర్కిల్లో సమస్యల పరిష్కారం చూపేది ఎవరు..?
- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎన్ని తీర్చారు
- అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
- రాజకీయ నాయకుల కనుసైగల్లో ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసులు కనబడితే అక్రమ నిర్మాణాలు కనపడవా..?

తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యల్ శూన్యం

ఉప్పల్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన సమస్యలు అసలు పరిష్కారం అవడం లేదని మేడ్చల్ మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఉప్పల్ సర్కిల్లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వాటిపై విచారణ చేపట్టి




ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఉప కమిషనర్ రాజు సెలవుపై వెళ్లడంతో ఇంచార్జ్ కమిషనర్ గా బోడుప్పల్ కమిషనర్ శైలజను ఇక్కడ నియమించారు. కానీ రెండు సర్కిల్ పెద్దవి కావడంతో సమస్యలను పరిష్కరించడంలో ఉప్పల్ ఇంచార్జ్ ఉప కమిషనర్ శైలజ ప్రజా సమస్యలను తీర్చడంలో సమయం సరిపోవటం లేదా.? పట్టించుకోవడం లేదా.? సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు ఇస్తున్న ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని సమస్యలను పరిష్కరించడంలో ఉప్పల్ సర్కిల్ అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యం..

ఉప్పల్ సర్కిల్ కు పూర్తిస్థాయి కమిషనర్ లేకపోవడంతో ఇక్కడ సమస్యలు కోకన్నులుగా ఉన్నాయని మరి ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసిన అసలు పట్టించుకోవడంలేదని ఎవరైనా ప్రశ్నిస్తే ఇక్కడ టౌన్ ప్లానింగ్ లో తగిన సిబ్బంది లేరని సెక్షన్ ఆఫీసర్ లేడని సమాధానం చెప్పడం హాస్యాస్పదంగా మారింది. సమస్యలపై టౌన్ ప్లానింగ్ ఆఫీస్ కి వెళితే అక్కడ అధికారులు ఎవరు ఉండకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం అనుమతులకు విరుద్ధంగా ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ప్రజాసంఘాల నాయకులు ఫిర్యాదులు అందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం స్పందించకపోవడం చూస్తుంటే కాసులు కనబడితే టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్రమ నిర్మాణాలు కనపడవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఉప్పల్ సర్కిల్లో చైన్ మాన్ లకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపిన వారు తమకు కావలసిన పనిని చేసుకొని అక్రమ నిర్మాణాల వైపు చూడడం లేదని స్థానికులు పదేపదే ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు.

### ప్రజావాణిలో ఫిర్యాదులపై చర్యలు శూన్యం..


ఉప్పల్ సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన సమస్యలను పట్టించుకోవడంలేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని మరి ముఖ్యంగా ఉప్పల్ భగాయతులో డి మార్ట్ ఎదురుగా ఉన్న రోడ్డు చాలా భయంకరంగా ఉందని, ప్రమాదాలు జరుగుతున్నాయని, వర్షాకాలం వచ్చిందంటే అక్కడ చెరువులను తలపించే విధంగా నీళ్లు నిలబడతాయని ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని పలుమార్లు అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు వేసిన తర్వాత డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకి లేపకుండా అలానే వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రామంతాపూర్ ఏడియారం హాస్పిటల్ నుండి ఎండోమెంట్ కాలనీ వరకు వేసిన రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని పలుమార్లు ప్రజా సంఘల నాయకులు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, పలు సమస్యలపై ఫిర్యాదులు చేసిన అధికారులు అసలు స్పందించడం లేదని

### రెండు సర్కిళ్లకు ఒకే ఏసిపి నాగిరెడ్డి పట్టించుకోరా.?

ఫిర్యాదులు చెత్తబుట్టలోకి సొమ్ములు జేబులోకి అన్నట్లుగా

ఉప్పల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి వ్యవహారం మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పిర్జాదిగూడ, ఉప్పల్ సర్కిల్లో బాధ్యతలు నిర్వహించడం వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని అధికారులకు ఎవరూ ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో ఉప్పల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి రాజ్యం నడుస్తుందని, రాజకీయ నాయకులకు తొత్తుగా మారి టౌన్ ప్లానింగ్ అధికారులు అనధికార కట్టడాలపై చర్యలు తీసుకోక పోతున్నారని భగయత్ రాజకీయ నాయకులకు అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతూ లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి అధికారులు రాజకీయ నాయకులు వాటాలుగా పంచుకుంటున్నారని ఉప్పల్ సర్కిల్లో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు నిర్మిస్తున్నారని వాటిపై చర్యలు




బాధ్యులైన అధికారులపై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలు చేపడితే తక్షణమే కూల్చివేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలకు అండగా నిరుస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాదులో ప్రతి గల్లీలో భారీ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసైగల్లో నిర్మాణాలు చేపడుతున్న వాటిపై ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో అసలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకు మున్సిపల్ శాఖలో విలువ లేదా.? అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్

- మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా
- జూన్ 12న బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ ఈ ఏడాది నుంచి అమలు చేయనున్నారు. ఈ బ్రేక్ ఫాస్ట్ విధానానికి సంబంధించిన మెనూ విడుదలైంది. మెనూలో బోండా, దోశ, పూరీ, మిల్లెట్ ఇడ్లీ, ఉప్మా ఉన్నాయి. రోజుకో వంటకాన్ని విద్యార్థులకు ఇవ్వనున్నారు. జూన్ 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులకు సరైన పోషకాలు అందించేలా మెనూను రూపొందించారు. ఈ ఫలహారాలలోకి చట్నీ, సాంబార్, మిక్స్ వెజిటెబుల్ కుర్మా వంటివి అందించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు బలవర్ధక ఆహారాన్ని అందించేందుకు ఈ బ్రేక్ ఫాస్ట్ విధానాన్ని ఈ సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ పథకం కోసం ప్రతి సంవత్సరం రూ.120 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ పథకం కింద రాష్ట్రంలోని 1.92 లక్షలమంది ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు మాత్రమే మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు. కానీ తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంతో, దీనిని ఈ సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు.

# నిత్యం తగినంత నీరు తాగాలి

- ఎండ తీవ్రతపై ప్రజలకు ప్రధాని మోదీ సూచనలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు. అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు.తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

- కేటీఆర్



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలు,ఈదురు గాలుల వల్ల మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన వరి, మొక్కజొన్న వంటి పంటలు దెబ్బతినడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగానికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వడ్లు కొట్టుకుపోతున్నాయని, రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్లే రైతులు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588